జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 216 | హైదరాబాద్, మే 26 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# వానా కాలం పంటలకు సర్వం సిద్ధం




**మెదక్, మే 25, (ప్రజాపాలన ప్రతినిధి) :** యాసంగిలో పంటలు బాగాపండి దండిగా ధాన్యం రావడం, కరోనా క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రభుత్వం మద్దతు ధరతోనే గ్రామాల్లో ధాన్యం కొనుగోలు చేస్తుండడంతో రైతుల్లో సంతోషం నెలకొంది. ధాన్యం అమ్మిన డబ్బులు చేతికి జల్ది అందుతుండడంతో వారిలో ఉత్సాహం నెలకొంది. ఇదే ఉత్సాహంతో వానకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం పొలాల్లో పేడ వేయడం, గడ్డిని తొలగించడం, పత్తి కట్టెలను ఏరడంతో పాటు వేసవి దుక్కుల్లో రైతులు బిజీగా ఉన్నారు. ఈనెల 25 నుంచి రోహిణి కార్తె ప్రారంభం కానున్నది. రోహిణిలోనే వరినారు పోసుకునేలా రైతులను వ్యవసాయ శాఖ అధికారులు సన్నద్ధం చేస్తున్నారు. తొలిసారి సిద్దిపేట జిల్లాలో ఈసారి ఆయిల్‌పాం సాగుకు శ్రీకారం చుడుతున్నారు. యాసంగిలో దండిగా ధాన్యం పండగా దిగుబడులు ఘననీయంగా పెరిగాయి. రైతులకు అనుకూలంగా గ్రామాల్లోనే మద్దతు ధరతో ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నది. ఇదే ఉత్సాహంతో రైతులు వానకాలం సాగుకు సమాయత్తం అవుతున్నారు. ప్రస్తుతం పొలాల్లో పేడ వేయడం, గడ్డిని తొలిగించడం, పత్తి కట్టెలను ఏరడంతో పాటు వేసవి దుక్కుల్లో రైతులు బిజీగా మారారు. ఈ నెల 25 నుంచి రోహిణి కార్తె ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. సాగుకు అదును దాటితే సరిగ్గా పంట రాదన్నది రైతుల నమ్మకం. సరైన సమయంలోనే సాగు పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. రోహిణి కార్తె ప్రారంభం కాగానే వరి నార్లు పోయడానికి సిద్ధమవుతున్నారు. రోహిణిలోనే వరినార్లు పోసుకునేలా రైతులను సన్నద్ధం చేయాలని ఇటీవల ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు వ్యవసాయశాఖ అధికారులకు టెలీకాన్ఫరెన్స్‌లో సూచించారు. ఇందుకు అనుగుణంగా సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల వ్యవసాయశాఖ అధికారులు వానకాలం సాగు ప్రణాళికను సిద్ధం చేశారు. ఆయా ఆగ్రోస్ కేంద్రాలు, అనుమతి పొందిన దుకాణాల్లో ఎరువులు, విత్తనాలతో పాటు జీలుగ, జనుమును అందుబాటులో ఉంచారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై ప్రత్యేక నిఘాను పెట్టారు. రైతులకు పెట్టుబడుల నిమిత్తం రైతుబంధు కింద ఎకరానికి రూ.5వేల చొప్పున రెండు పంటలకు గాను రూ.10వేలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నది. వానకాలం పంట పెట్టుబడికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే రైతుబంధు డబ్బులను విడుదల చేయనున్నది. సిద్దిపేట జిల్లాలో రంగనాయక, కొండపోచమ్మ రిజర్వాయర్లతో పాటు తోటపల్లి ఆన్‌లైన్ రిజర్వాయర్, తపాస్‌పల్లి రిజర్వాయర్, శనిగరం మధ్యతరహా ప్రాజెక్టులు, మెదక్ జిల్లాలో మంజీరా, హల్దీ ప్రాజెక్టులు, సంగారెడ్డి జిల్లాలో సింగూరు ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టుల కింద ఈ సారి సాగు విస్తీర్ణం పెరుగనున్నట్లు అధికారుల అంచనా. 2021 సంవత్సరం వానకాలం సాగు అంచనాను వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించారు. ఈ ఏడాది అన్ని పంటలు కలిపి 5.30 లక్షల ఎకరాల్లో సాగు కానున్నదని అధికారుల అంచనా. ఇందుకు తగ్గట్టుగా ఎరువులు, విత్తనాలను అన్ని మండల కేంద్రాలతో పాటు పట్టణ కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. ఎక్కువగా వరి, పత్తి, కంది తదితర పంటలను సాగుచేసేలా రైతులను అధికారులు సమాయత్తం చేస్తున్నారు. జిల్లాలో కొత్తగా ఈ సారి ఆయిల్‌పాం సాగు సైతం కానున్నది. వ్యవసాయశాఖ అధికారులు రూపొందించిన వానకాలం సాగు అంచనా ప్రకారం, అన్ని పంటలు కలిపి 5,30,578 ఎకరాల్లో సాగు కానున్నాయి. జిల్లాలో 2.71 లక్షల మంది రైతులు ఉన్నారు. మొత్తం సాగుభూమి 6.21 లక్షల ఎకరాలు ఉంది. వానకాలం సాగులో భాగంగా జిల్లాలో 2,23,626 ఎకరాల్లో వరిసాగు అంచనా వేశారు. ఇందుకోసం 40,253 క్వింటాళ్ల విత్తనాలను సిద్ధంగా పెట్టారు. అత్యధికంగా పత్తి పంట ను సాగు చేసేలా ప్రభుత్వం గతేడాది నుంచి రైతులను ప్రోత్సహిస్తున్నది. 2,43,100 ఎకరాల్లో పత్తి సాగుకు 4,86,201 పత్తి ప్యాకెట్లు, మొక్కజొన్న 11,283 ఎకరాల్లో, విత్తనాలు 895 క్వింటాళ్లు, వేరుశనగ 738 ఎకరాల్లో, 443 క్వింటాళ్ల విత్తనాలు, పెసర 946 ఎకరాల్లో, 76 క్వింటాళ్లు, కంది 50,885 ఎకరాల్లో 3,053 క్వింటాళ్ల విత్తనాలను సిద్ధంగా ఉంచారు. ఎరువులు 48,945 మెట్రిక్ టన్నుల యూరియా, 26,002 మెట్రిక్ టన్నుల డీఏపీ, 9,381 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 51,595 మెట్రిక్ టన్నుల ఎన్‌పీకే, మొత్తం 1,35,923 మెట్రిక్ టన్నుల ఎరువులను జిల్లా కోసం కేటాయించారు. మెదక్ జిల్లాలో వరి పంటకు సంబంధించి 1.85 లక్షల ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. పత్తి గతేడాది 85వేల ఎకరాల్లో సాగుకాగా, ఈ సారి 95వేల ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉంది. కంది గతేడాది 17వేల ఎకరాల్లో సాగుచేశారు. ఈ సారి 30వేల ఎకరాల్లో సాగు అంచనా వేస్తున్నారు. అన్ని పంటలు కలిపి 3,21,650 ఎకరాల్లో రైతులు సాగు చేయనున్నారని వ్యవసాయశాఖ అధికారులు అంచనాలు సిద్ధం చేశారు. జిల్లాకు మొత్తం 38,200 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని అంచనా సిద్ధం చేశారు. డీఏపీ 4,260 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 2700 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 5,550 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 14,500 మెట్రిక్ టన్నులు అవసరమని అంచనా వేశారు. 46,250 క్వింటాళ్ల వరి విత్తనాలు, 1,200 క్వింటాళ్ల కందులు, 900 క్వింటాళ్ల పత్తి, 272 క్వింటాళ్ల పెసర్లు, 360 క్వింటాళ్ల సోయాబీన్, 80 క్వింటాళ్ల జొన్న, 60 క్వింటాళ్ల మినుములు అవసరమవుతాయని వ్యవసాయ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సంగారెడ్డి జిల్లాలో ఈ ఏడాది

## ఇరిగేషన్‌శాఖపై సీఎం కేసీఆర్ సమీక్ష



**హైదరాబాద్, మే 25 (ప్రజాపాలన ప్రతినిధి) :** ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ ఇరిగేషన్‌శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సీతారామ, దేవాదుల, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుల్లోని కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిస్థితులపై ఆరా తీయనున్నారు. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులపై, ఎన్‌పీఏల అంశంపై మాట్లాడే అవకాశం ఉంది. చెరువులు నిండిన నేపథ్యంలో వర్షా కాలం నీటి మళ్లింపుపై సీఎం కేసీఆర్ అధికారుతో చర్చించనున్నారు.

## ప్రైవేట్ బ్యాంకర్లతో ఆర్బీఐ గవర్నర్ కీలక భేటీ



**న్యూఢిల్లీ, మే 25, ప్రజాపాలన ప్రతినిధి :** కరోనా సెకండ్ వేవ్ వ్యాప్తితో ఆర్థిక వ్యవస్థ రికవరీకి అడ్డంకులు నెలకొన్న నేపథ్యంలో ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం కొన్ని ప్రైవేట్ బ్యాంకుల మేనేజింగ్ డైరెక్టర్లు, సీఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. ఆర్బీఐ ప్రకటించిన కొవిడ్-19 ఉపశమన చర్యలను సత్వరమే చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా ప్రైవేట్ బ్యాంకుల అధిపతులను కోరారు. మహమ్మారి విసిరిన సవాళ్లతో సతమతమవుతున్న వ్యాపారులు, వ్యక్తులకు ఊతమిచ్చేలా వివిధ ఆర్థిక సేవలను వేగవంతం చేయాలని సూచించారు. భారత బ్యాంకింగ్ రంగంలో ప్రైవేట్ బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆర్బీఐ గవర్నర్ ప్రశంసించారు. బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్లను మరింత పటిష్టంగా రూపొందించుకునేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్లు ఎంకే జైన్, ఎం రాజేశ్వరరావు, మైఖేల్ డీ . పాత్రా, టీ రవిశంకర్ పాల్గొన్నారు.

# మూడు రాష్ట్రాలకు ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు




**న్యూఢిల్లీ, మే 25, ప్రజాపాలన ప్రతినిధి :** రైతులు ధర్నా చేస్తున్న ప్రదేశాల్లో కోవిడ్-19 వ్యాపించకుండా నిరోధించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ) మూడు రాష్ట్రాలను ఆదేశించింది. కోవిడ్-19 మహమ్మారి రెండో ప్రభంజనం తీవ్రంగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్‌హెచ్ఆర్సీ జారీ చేసిన మార్గదర్శకాలను నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్న రైతులు పాటించడం లేదని ఆరోపిస్తూ దాఖలైన ఫిర్యాదుపై విచారణ జరుపుతోంది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్న రైతులు కోవిడ్-19 మహమ్మారి నుంచి తప్పించుకోవడానికి పాటించవలసిన మార్గదర్శకాలను పాటించడం లేదు. ఈ వైఖరి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నియమ, నిబంధనలకు, ఎన్‌హెచ్ఆర్సీ జారీ చేసిన మార్గదర్శకాలకు వ్యతిరేకం. రోజు రోజుకూ పెద్ద సంఖ్యలో రైతులు ఈ ధర్నా ప్రదేశాలకు చేరుకుంటుండటంతో ఈ దయనీయ పరిస్థితి మరింత దయనీయంగా మారే అవకాశం ఉంది. ఈ రైతులు తమ జీవితాలను పణంగా పెట్టడం మాత్రమే కాకుండా, గ్రామీణ ప్రాంతాలకు ఈ వైరస్ వాహకులుగా మారే అవకాశం ఉంది. ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నవారిలో దాదాపు 300 మంది రైతులు వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయారు. వీరిలో కొందరు కోవిడ్-19 వల్ల ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం బ్లాక్ ఫంగస్, వైట్ ఫంగస్ వంటి వ్యాధులు కూడా తీవ్రంగా కనిపిస్తున్నాయి. మే 26న బ్లాక్ డే నిర్వహించేందుకు రైతులు సమాయత్తమవుతున్నారు. ఈ నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోరారు. దీనిని విచారణకు చేపట్టిన ఎన్‌హెచ్ఆర్సీ మంగళవారం ఉత్తర ప్రదేశ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. రైతులు నిరసన కార్యక్ర మాలు నిర్వహిస్తున్న ప్రదేశాల వద్ద కోవిడ్ వ్యాప్తిని నిరోధించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించా లని కోరింది. నాలుగు వారాల్లోగా నివేదికలను సమర్పించాలని కోరిం ది. ఈ నోటీసులను ఈ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు పంపించింది. దేశంలో ఆరోగ్య సం రక్షణ మౌలిక సదుపాయాలు తగినంతగా లేకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని, ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రభుత్వా లు అష్ట దిగ్బంధనం, కట్టడి ప్రాం తాలు వంటి చర్యలు తీసుకుంటు న్నాయని పేర్కొంది. ఇటువంటి చర్యలు తీసుకుంటున్నప్పటికీ బ్లాక్ ఫంగస్ వంటి వ్యాధులు తలెత్తుతు న్నాయని పేర్కొంది. ఇలాంటి సమ యంలో ప్రాణాలను కాపాడుకోవ టమే మనందరి కర్తవ్యం కావాలని తెలిపింది.

## ఇంటర్మీడియట్ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్, మే 25 (ప్రజాపాలన ప్రతినిధి :** ఇంటర్మీడియట్ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. నేటి నుంచి జులై 5వ తేదీ వరకు ప్రవేశాలకు అనుమతి. జూన్ 1 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం ఆన్‌లైన్ తరగతులు ప్రారంభం కానున్నాయి. ఇంటర్నెట్ మార్కుల మెమోల ఆధారంగా ప్రాథమిక ప్రవేశాలు చేసుకోవాల్సిందిగా కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఇంటర్‌బోర్డు సూచించింది. అనంతరం ఎస్ఎస్‌సీ పాస్ సర్టిఫికేట్, టీసీ, స్టడీ సర్టిఫికెట్ల ఆధారంగా ప్రవేశాలను ధ్రువీకరించాలని పేర్కొంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ట్రాన్స్‌జెండర్లకు మోదీ సర్కార్ తీపికబురు

### అకౌంట్లలో రూ.15000 రూపాయలు జమ

### దరఖాస్తు కు చివరి తేదీ మే 31

**హైదరాబాద్, మే 25, (ప్రజా పాలన ప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వం తీట్రాన్స్‌జెండర్లకు అంతీపికబురు అందించింది. వారి బ్యాంక్ అకౌంట్లలో రూ పదిహేను వేలు జమ చేస్తుంది. కరోనా కష్టకాలంలో ఇది వారికి ఊరట కలిగించే అంశమని చెప్పుకోవచ్చు. ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులు ప్రభుత్వ సహాయం కోరుతూ కాల్స్, ఈమెయిల్స్ చేసినట్లు కేంద్రం ఒక ప్రకటనలో పేర్కొంది. ట్రాన్స్‌జెండర్ సంక్షేమానికి నోడల్ మంత్రిత్వ శాఖగా ఉన్న సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ప్రతి ట్రాన్స్‌జెండర్‌కు ప్రాథమిక అవసరాల కోసం తక్షణ సహాయంగా రూ. 1,500 జీవనాధార భత్యాన్ని అందించాలని నిర్ణయించింది. ఈ ఆర్థిక సహాయం ట్రాన్స్‌జెండర్ సమాజానికి రోజువారీ అవసరాలను తీర్చడానికి సహాయపడుతుంది. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల కోసం పనిచేస్తున్న ఎన్జీఓలు, కమ్యూనిటీ-ఆధారిత సంస్థలు (సీబీఓ) ఈ ఆర్థిక సాయం గురించి ట్రాన్స్‌జెండర్లలో అవగాహన కల్పించాలని ప్రభుత్వం కోరింది. కేంద్ర ప్రభుత్వం గత ఏడాది లాక్ డౌన్‌లో కూడా ఇలానే ఆర్థిక సాయం చేసింది. రేషన్ కిట్లను అందించింది. ఆధార్ నెంబర్, బ్యాంక్ అకౌంట్, మొబైల్ నెంబర్ వంటి వివరాలు అందించాలి. హొరూ. 1500 కోసం మే 31లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# ఇస్రో ఆన్ లైన్ క్లాసులు

**నిజామాబాద్, మే 25, (ప్రజాపాలన ప్రతినిధి) :** మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త ఆవిష్కరణలను చేయాలన్న కుతూహలం, అందుకు మన మేధస్సును, పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉన్నది. రోజురోజుకూ సాంకేతికత అభివృద్ధి చెందుతున్నది. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులకు అంతరిక్ష విషయాలపై అవగాహన కల్పించడం కోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ముందుకు వచ్చింది. ఈ మేరకు ఆన్‌లైన్ తరగతులను నిర్వహించనున్నది. ఇది ఉపాధ్యాయులకు ఒక సువర్ణావకాశంగా చెప్పుకోవచ్చు. వారు నేర్చుకున్న విషయాలను విద్యార్థులకు బోధించడంతో వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే ఉపయోగపడుతున్నది. ఇస్రో పరిధిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ (ఐఐఆర్ఎస్) ప్రత్యేకంగా ఉపాధ్యాయుల కోసం ఓ కోర్సును ప్రారంభించింది. ఈ కోర్సును ఆన్‌లైన్‌లో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఆసక్తి ఉన్న వారు ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి. అంతరిక్ష పరిశోధనతో పాటు సామాజిక అంశాలపై పాఠాలు బోధించనున్నారు. ఆర్థిక, సామాజిక అభివృద్ధి వాతావరణ సమాచారం, దూరవిద్య, పర్యావరణం, శీతోష్ణస్థితిపై అధ్యయనం, ఆహారం, నీటి భద్రత, ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన కల్పించనున్నారు. ఉపాధ్యాయులు వీటిని సద్వినియోగం చేసుకుంటే వీరితో పాటు విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. విద్యార్థులకు ప్రాజెక్టుల రూపకల్పన, నూతన ఆవిష్కరణలు సైన్స్‌బోధనలో ఉపయోగపడే అవకాశం ఉంది. ఇస్రో సంస్థ 2017 నుంచి ఆన్‌లైన్‌లో శిక్షణ కోర్సులు నిర్వహిస్తున్నది. అప్పటినుంచి ఇప్పటి వరకు 76 సార్లు శిక్షణ ఇచ్చారు. ఇప్పటివరకు దేశ వ్యాప్తంగా 3.05 లక్షల మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులు ఈ శిక్షణకు అర్హులు. కామారెడ్డి జిల్లావ్యాప్తంగా 1,084 ప్రభుత్వ, 174 ప్రైవేట్, 19 కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయి. 4 వేల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, 2,500 మంది ప్రైవేట్ ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. భౌతిక, రసాయన, జీవ, గణితశాస్త్రం బోధించే ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.

# రైతుల కంట్లో కారం

**వరంగల్, మే 25, (ప్రజాపాలన ప్రతినిధి) :** మిర్చి రైతుల కంట్లో వ్యాపారులు కారం కొడుతున్నారు. అవసరాలు తీర్చుకోవడానికి.. అప్పులు కట్టుకోవడానికి చాలా కాలం తర్వాత సోమవారం ప్రారంభమైన మార్కెట్‌కు మిర్చి పంటను తీసుకువచ్చిన రైతులను ఖరీద్దారులు నిండా ముంచేస్తున్నారు. లాక్‌డౌన్‌కు ముందు మార్కెట్‌లో నాణ్యమైన క్వింటా మిర్చి ధర రూ. 15000ల నుంచి 17000ల వరకు పలికింది. మెజార్టీ రైతులకు కనీస రూ. 14000ల ధరైనా దక్కేది. సోమవారం ఒక్కరోజే లక్షకు పైగా మిర్చి బస్తాలు మార్కెట్‌కు చేరడంతో వ్యాపారులు ధరను అమాతంగా తగ్గించేశారు. మేలు రకం మిర్చి ధర అతి కొద్దిమంది రైతులకు రూ. 11000వేలు పెట్టి ఎక్కువమంది రైతులకు రూ. 9000లలోపే నిర్ణయించారు. కొంతమంది రైతులకైతే రూ. 6000, రూ. 5000, రూ. 4500 ధర నిర్ణయించి నిలువు దోపిడీ చేయడం గమనార్హం. రైతులు ఎంతమాత్రం కూడా ఊహించని ధరను ఖరీద్దారులు పెడుతుండటం రైతులు కంట్లో కన్నీరొలుకుతోంది. కేవలం నెల రోజుల తేడాలో ధరను దాదాపు 10వేలను తగ్గించేయడం వ్యాపారుల దోపిడీకి నిదర్శనం. మార్కెట్‌కు తీసుకొచ్చిన సరుకును ఇంటికి తీసుకెళ్లే పరిస్థితి లేకపోవడంతో మోసపోతున్నామని తెలిసి కూడా రక్తపు చుక్కలను చెమట చుక్కలుగా మార్చి పండించిన మిర్చి పంటను తెగనమ్ముకుంటున్నారు. కొద్దిమంది రైతులు కోల్డ్‌స్టోరేజీల్లో పెట్టుకుందామని అధికారులను అడుగుతున్నా.. వారి వద్ద నుంచి ఫుల్లుగా నిండి ఉన్నాయనే సమాధానం వస్తోంది. కరోనా వైరస్ వ్యాప్తి పేరుతో సుదీర్ఘకాలం మార్కెట్లో విక్రయాలు నిర్వహించకుండా చేసి? ఇప్పుడు రైతులంతా ఒకే సారి సరుకును మార్కెట్‌కు తరలించేలా వ్యూహాత్మకంగా కొనుగోళ్లు చేపడుతున్నారని కొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు. సుదీర్ఘకాలం తర్వాత మార్కెట్ సోమవారం ప్రారంభంకావడంతో ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల వేలాది మంది రైతులు మిర్చి బస్తాలను మార్కెట్‌కు తరలించారు. దాదాపు ఉదయం 10గంటల వరకు మార్కెట్లోకి లక్షకు పైగా బస్తాలు ఉన్నట్లు మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. మార్కెట్‌లోని మిర్చి, పత్తి యార్డులన్నీ ఫుల్ కాగా.. ఇంకా వేలాది బస్తాలు యార్డుల ఆవరణల్లో నెట్టుకొట్టారు. అకాల వర్షమొస్తే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారే అవకాశం ఉంది. అన్ని కష్టాలకు, నష్టాలకు ఓర్చుకుని కనీసం ధర అయినా బాగా పడితే చాలు చేతుల కష్టమైనా గిట్టుబాటు అవుతుందనుకుంటే.. ఇక్కడ అది కూడా సాధ్యం కాదని తేలిపోయింది సారూ అంటూ వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ మండలానికి చెందిన ధస్రు అనే లంబాడీ రైతు చెబుతూ కన్నీరు పెట్టుకున్నాడు.

# క్రాస్‌రోడ్స్‌లో అమీర్‌పేట చదువులు

**హైదరాబాద్, మే 25, (ప్రజా పాలన ప్రతినిధి) :** కరోనా విసిరిన పంజాతో ఐటీ విద్యా రంగం ఏడాది కాలంగా కర్ఫ్యూలోనే కుదేలవుతుం ది. సాఫ్ట్‌వేర్‌గా తమ లక్ష్యాన్ని చేరుకోవాలన్న పట్టుదలతో ఉన్న ఐటీ విద్యార్థులు సరైన శిక్షణలకు దూరమయ్యారు. ఐటీ శిక్షణ కేంద్రాలకు మే, జూన్, జూలై నెలలు అత్యంత కీలకం. ఎందుకం టే అకాడమిక్ ఇయర్‌ను పూర్తి చేసుకుని కళాశాల నుంచి బయట కు వచ్చిన విద్యార్థులు సాఫ్ట్‌వేర్ కొలువు కోసం ఇక్కడి శిక్షణ కేంద్రాల వైపు మళ్లుతారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని దాదాపు 18 రాష్ట్రాల నుంచి శిక్షణ తీసుకునేం దుకు నగరానికి వస్తారు. ఎందుకంటే ఇక్కడ కాస్ట్ ఆఫ్ లివింగ్ తక్కువ కావడంతో పాటు ఐటీ కోర్సుల ఫీజులు చాలా తక్కువ. ఆ ప్రకారంగా ఏడాదికి దాదాపు ఐదు లక్షల మంది విద్యార్థులు తమ డ్రీమ్ జాబ్‌ను సాధించేందుకు అమీర్‌పేట కేంద్రంగా ఉన్న ఐటీ శిక్షణ కేంద్రాల్లో వాలిపోతుంటారు. కాని కరోనా దెబ్బకు ఏడాది కాలంగా సీన్ రివర్స్ అయ్యింది. విద్యార్థులు లేక శిక్షణ కేంద్రాలు బోసిపోయాయి. ఒక్క విద్యార్థి శిక్షణ కేంద్రం గడప తొక్కాడంటే.. అతన్ని ఏదో రకంగా తమ విద్యార్థిగా మలచుకునేందుకు నానా ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటిది సంవత్సరం పాటు విద్యార్థులు దూరమైతే పరిస్థితి ఏమిటో ఊహించుకోవచ్చు. అమీర్‌పేట కేంద్రంలో 400 నుంచి 450 వరకు శిక్షణ కేంద్రాలు ఉంటే కరోనా దెబ్బకు అందులో 80 శాతం మేర దివాళా తీసి పెట్టేబేడా సర్దుకున్నాయి. ఇక మిగతా 20 శాతం సంస్థలు 'ఆన్‌లైన్' అనే వేదికతో బతికిబట్టకడుతున్నాయి. మారుతున్న సాంకేతికతను విద్యార్థులకు పంచినట్టుగానే.. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను బట్టి తాము మారక తప్పదన్న నిర్ణయానికి వచ్చి గత కొన్ని నెలలుగా ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తూ వస్తున్నాయి. పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్‌లో చెప్పేసినట్లుగా చెప్పేస్తే కుదరదు. ఐటీ శిక్షణ అంటే విద్యార్థిని ఉద్యోగ జీవితంలోకి ఆహ్వానించే ఒక వేదిక. అందుకు తగ్గట్టుగా విద్యార్థులకు ఐటీ విజ్ఞానాన్ని నూరిపోయాల్సి ఉంటుంది. ఫిజికల్ తరగతులతోనే ఇది సాధ్యమయ్యే ప్రక్రియ. అలాంటిది ఆన్‌లైన్‌లో ఆ తతంగాన్ని పూర్తి చేయాలంటే పెద్ద సవాలే. అందుకు తగ్గ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సర్వర్స్‌ను, ఆన్‌లైన్ సిమిలేటర్స్‌ను సమకూర్చుకోవాలి. ఐటీ శిక్షణ కేంద్రాలకు ఇది మరింత భారం. అయినప్పటికీ వేళ్ల మీద లెక్కించేంత సంఖ్యలో మాత్రమే రిస్క్ తీసుకుని ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తున్నాయి. ఫిజికల్ క్లాసుల ద్వారా అందించే క్వాలిటీని ఇవ్వలేకపోయినా.. 70 శాతం మేర విద్యార్థులకు న్యాయం చేసేందుకు నానా తంటాలు పడుతున్నాయి. అలా ఉంటే తప్ప విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్‌ను అందించలేమన్న నిర్ణయానికి వచ్చాయి. ఆయా సంస్థలు ఇస్తున్న భరోసాతోనే విద్యార్థులు ఆన్‌లైన్ తరగతుల వైపు మళ్లారు. అది మైత్రీవనం భవనంలో కొనసాగుతున్న ఐటీ శిక్షణ కేంద్రం. కరోనాకు ముందు 80 మంది పనిచేసే వారు. ఆన్‌లైన్ శిక్షణ కొనసాగిస్తుండడంతో ఇప్పుడు కేవలం నలుగురితో నడిపిస్తున్నారు. ఇది మచ్చుకు ఒక ఉదాహరణ మాత్రమే. ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాల్లో ఉద్యోగులను భారీగా కుదించుకోగా.. ఇక మూతపడ్డ శిక్షణ కేంద్రాల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వీరంతా ప్రత్యక్షంగా ఇక్కడి సెంటర్లను నమ్ముకుని జీవించే వారు. ఇక ఐటీ కేంద్రాల మాటున పరోక్షంగా ఆధారపడ్డ వారూ చాలామందే ఉన్నారు. టిఫిన్ సెంటర్లు, చాట్ బండార్లు, టీస్టాల్స్... ఇలా పదుల సంఖ్యలో చిరు వ్యాపారులు ఇక్కడ ఐటీ విద్యార్థులను నమ్ముకుని బేషుగ్గా బతికేసే వారు. కానీ ఇప్పుడు చాలా మంది చిరు వ్యాపారులు తమ అడ్డాలను మార్చేసుకున్నారు. అలాగే శిక్షణ కేంద్రాలకు ప్రచారం కల్పించేందుకు ఒక పెద్ద టీమ్ ఉంటుంది. ఇప్పుడు వారంతా అడ్రస్ లేకుండా పోయారు. ఆయా సంస్థలు అందించే కోర్సుల వివరాలతో భారీగా ప్రచార కరపత్రాలు ముద్రించే వారు. ఇప్పుడు ముద్రణ సంస్థల నిర్వాహకులు సైతం బిక్కమొహం వేసేశారు. ఇక అన్నింటి కంటే ముఖ్యంగా హాస్టల్స్ నిర్వాహకుల పరిస్థితి అగమ్యగోచరం. ఆన్‌లైన్ తరగతులతో చాలామంది విద్యార్థులు ఇంటి బాటపట్టగా కొద్ది మందితో హాస్టల్స్ నిర్వహణ కష్టతరంగా మారింది. ఇలా కరోనా ప్రభావంతో ఏడాది కాలంగా తమ లక్ష్యాలను చేరుకోలేక ఐటీ విద్యార్థులతో పాటు ఐటీ శిక్షణ కేంద్రాలు, వాటిలో పనిచేసే ఉద్యోగులు, వాటిని నమ్ముకొని వ్యాపారం సాగించే వారి ఉపాధిపై తీవ్రంగా వేటు పడింది.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి మే 25 ప్రజా పాలన ప్రతినిధి:** బెల్లంపల్లి నియోజకవర్గం లోని బెల్లంపల్లి, తాండూర్, మండలంలోని లబ్ధిదారులకు రెండు కోట్ల 12 లక్షల 24వేల 592 రూపాయల షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. మంగళవారం నాడు ఎమ్మెల్యే విడిది కార్యాలయంలో మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు 1,16,13,456 రూపాయలు మరియు తాండూరు మండల ఎమ్మార్వో కార్యాలయంలో 96మంది లబ్ధిదారులకు 96,11,136 కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముభారక్ చెక్కులను అందచేసినట్లు ఆయన తెలిపారు. ఈకరోనా ఆపత్కాల సమయంలో రాష్ట్ర ఆదాయం గణనీయంగా తగ్గినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలకు కళ్యాణలక్ష్మి, షాదీముభారక్, సీఎం రిలీఫ్ ఫండ్, రైతుబంధు, రైతుభీమా లాంటి సంక్షేమ పథకాల ఫలాలను ఆపని ముఖ్యమంత్రి మనకు ఉండడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. అదేవిధంగా పదే పదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విమర్శించే బి జే పీ మరియు కాంగ్రెస్ పార్టీల నాయకులు బీ జే పి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ప్రజల కోసం ఇలాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారా అని ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎవరు పనిచేస్తున్నారో తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రానున్న కాలంలో ఆ ప్రజలే అనవసరమైన ఆరోపణలు చేస్తున్న బి జే పీ మరియు కాంగ్రెస్ నాయకులకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు, ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ శ్వేత-శ్రీధర్ , వైస్ చైర్మన్ సుదర్శన్, కౌన్సిలర్లు, తాండూరు మండల ఎంపీపీ ప్రణయ్ , జడ్పీటీసీ బాణయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు గెల్లి రాజలింగు, మధు, మురళి, ఎమ్మార్వోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ వివాదం ఓ ప్రాణం తీసింది

### తోటి కోడళ్ల మధ్య పంచాయతీ లో ఒకరి తండ్రి మృతి. సంఘటనా స్థలం ను పరిశీలించిన సీఐ సతీష్




**పాలేరు మే 25 ప్రజాపాలన ప్రతినిధి :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి సెల్ఫోన్ వివాదం.. చిలికి... చిలికి గాలి వానగా మారి....ఓ నిండు ప్రాణంను బలి తీసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని, ఆచార్లగూడెం కు చెందిన తొటి కోడళ్ల మధ్య జరిగిన వివాదంలో ఒకరు మృతి చెందారు. కొలికపోంగు రవికిరణ్, రవితేజ లు అన్నదమ్ములు. ఇటీవల రవికిరణ్ భార్య స్వర్ణకుమారి సెల్ఫోన్ పోయిందని అది తోటి కోడలు శ్రీలత తీసిందని అనుమానంతో రోజు గోడవ పడుతున్నారు. రెండు కుటుంబాల మధ్య వివాదం, తారాస్థాయికి చేరుకుంది. ఈ పంచాయతిని పెద్దల సమక్షంలో పరిష్కరించుకునేందుకు శ్రీలత తండ్రి ఆచార్లగూడెం కు చెందిన జిల్లపల్లి గోవింద్ (57) ను పిలిపించారు. అదే విధంగా సూర్యాపేట జిల్లా, నడిగూడెం .. మండలం, కె.రామ చంద్రాపురం గ్రామానికి చెందిన స్వర్ణకుమారి తల్లితండ్రులు, బంధువులను మంగళవారం పంచాయతీకి పిలిపించారు. పంచాయతీలో మాటా, మాటా పెరిగి గోవింద్ పై స్వర్ణకుమారి తల్లి జయమ్మ, తండ్రి బాబు, తమ్ముడు నరేందర్, పెద్దమ్మ కొడుకు నవీన్ లు దాడి చేసి కొట్టారు. బలంగా తన్నటం వలన సీసీ రోడ్డు పై పడటంతో తలకు బలమైన గాయమైంది, అపస్మారక స్థితిలో ఉన్న గోవింద్ ను వైద్యం కోసం నేలకొండపల్లి హస్పిటల్ కు తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి, అప్పటికే చనిపోయారని చెప్పారు. సంఘటనా స్థలం ను కూసుమంచి సీఐ సతీష్ కుమార్, ఎస్సై ఆశోక్ రెడ్డి, ట్రైనీ ఎస్సై కుశకుమార్ లు చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడు తుమ్ముడు జిల్లపల్లి పాండురంగయ్య తన అన్న ను కావాలనే కొట్టి చంపారని, ఐదుగురు పై కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ను ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్ కు తరలించారు.

# వానా కాలం పంటలకు సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

7,40,845 ఎకరాల్లో పంటలు సాగుచేస్తారని అధికారులు అంచనా వేశారు. 49,231.45 వేల క్వింటాళ్ల సబ్సిడీ విత్తనాలను సిద్ధం చేశారు. 1,20,953 మెట్రిక్ టన్నుల ఎరువులను నెలల వారీగా అందుబాటులో ఉంచారు. గతేడాది కంటే ఈ సారి 1400 ఎకరాల్లో అధికంగా పంటలు సాగుకానున్నట్లు వ్యవసాయాధికారుల నివేదికలో పేర్కొన్నారు. అత్యధికంగా పత్తి సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. 4.20 లక్షల ఎకరాల్లో పంట వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది. సోయాబీన్ ఈ సారి కేవలం 15,000 ఎకరాల్లో సాగుకానున్నట్లు అధికారులు తెలిపారు.

# కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలి

### ప్రయివేట్ ఆసుపత్రుల యజమానులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ (యం )డిమాండ్.




**మంచిర్యాల టౌన్, మే25, ప్రజాపాలన :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరోనా పేషెంట్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతు, శవాలతో వ్యాపారం చేస్తూ,బాధితులను పీల్చి పిప్పి చేస్తు మాఫియాలాగా వ్యవరిస్తున్న ప్రయివేట్ ఆసుపత్రుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోని,ఆసుపత్రులను మూసివేసే ధైర్యం బి జె పి మోడీ, టి ఆర్ ఎస్ కేసిఆర్ ప్రభుత్వానికిగానీ,జిల్లాలో ఉన్న ప్రభుత్వ విప్, ప్రజాప్రతినిధుల కు ఉన్నదా? ప్రైవేట్ ఆసుపత్రుల మాఫియాకు కీలుబొమ్మలయ్యారా? ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన మీకు సోయిలేదా?బాధితుల ఆర్తనాదాలు మీ చెవులకు వినబడం లేదా? అని సిపిఐ (ఏమ్ ) ప్రశ్నిస్తుందాని అన్నారు. మీ నిర్లక్ష్యం మూలంగా మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే వందలాది మంది చనిపోయి, వేలాదిమంది దిక్కు మొక్కు లేకుండ ఉన్నారు. జలగాల్లగా పీడిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులకు ఫీజులు కట్టడానికి ఉన్న అస్తులమ్ముకొని లక్షలాది రూపాయలు చెల్లించిన, తమవారిని కాపాడుకోలేక రోడ్డు పాలు అవుతున్న అనేక కుటుంబాలు శోక సంద్రంలో ఉన్నా కూడ మీకు కనికరం రావడం లేదా? అసెంబ్లీ సాక్షిగా 1000 కోట్లయిన ఖర్చు చేస్తానన్న మాటలు నీటి మూటలేనా? ప్రజలను కాపాడటంలో మాటలే తప్ప చేతలతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కల్పించలేక పోయారు. ప్రజల ప్రాణాలు కాపాడలేని మీకెందకు పదవులని ప్రశ్నిస్తుందాని సిపిఐ (ఏమ్) కార్యదర్శి మంచిర్యాల జిల్లా కమిటీ సంకే రవి తెలిపారు.

# మఫ్టీలో ఏసీపీ...

**మెదక్, మే 25, (ప్రజాపాలన ప్రతినిధి) :** సిద్దిపేటలో అమలవుతున్న తీరును పరిశీలించడానికి సిద్దిపేట ఇంచార్జ్ అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ ఆదివారం రాత్రి మఫ్టీలో బైకుపై పర్యటించి పట్టణంలోని అన్ని చెక్‌పోస్టులను పరిశీలించారు. మఫ్టీలో తిరుగుతున్న విషయం తెలియకుండా ఉండేందుకు ముఖానికి మాస్కుగా టవల్‌తో ముఖాన్ని కవర్ చేశారు. అయితే అన్ని పర్యటించే సమయంలో హెల్మెట్ పెట్టుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ట్రాఫిక్ రూల్స్ సామాన్య జనానికేనా? పోలీసులకు వర్తించవా అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.సిద్దిపేట పట్టణంలోని అన్ని చెక్‌పోస్టుల వద్ద పోలీసులు ఎలాంటి బందోబస్తు నిర్వహిస్తున్నారన్న విషయం తెలుసుకోవానికి సిద్దిపేట ఏసీపీ రామేశ్వర్ వినూత్న ప్రయోగం చేశారు. పోలీస్ యునిఫాంలో కాకుండా సివిల్ డ్రెస్ లో ముఖానికి టవల్ కట్టుకొని ద్విచక్ర వాహనంపై సామాన్యుడిలా పర్యటించారు. అన్ని చెక్‌పోస్ట్ ల వద్ద పోలీసులు ఏసీపీని గుర్తించలేదు. సామాన్య వ్యక్తిలా భావించి ఎందుకు వచ్చావని అడగ్గా? తాను బైక్ మెకానిక్ నని, గోళీ తెచ్చుకోవడానికి మెడికల్ షాప్ కు వచ్చానని, తన ఇల్లు సిద్దిపేట ఎల్లమ్మ టెంపుల్ వద్ద ఉంటుందని, తాను వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని సమాధానమిచ్చాడు. అబద్ధం చెబుతున్నాడు గ్రహించిన బందోబస్తు పోలీసులు అతన్ని బైక్‌ను ఆపివేశారు. అరే సార్ మెడికల్ షాపుకు అనుమతి ఇచ్చారు కానీ గోళి తెచ్చుకోవడానికి మాకు అనుమతి ఇవ్వరా అంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ పోలీసులు అతను చెప్పిన సమాధానం పట్ల సంతృప్తి చెందలేదు. మఫ్టీ లో వచ్చింది తమ ఉన్నతాధికారి అని తెలియని కొందరు పోలీసులు ఏసీపీ తో దురుసుగా ప్రవర్తించారు కూడా. ఓ చెక్‌పోస్టు వద్ద మంత్రి పీఏకు తనకు తెలుసని, తనతో మాట్లాడాలని బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులను అడిగారు. వారు దానికి ఒప్పుకోలేదు. ఇలా అన్ని చెక్‌పోస్టుల వద్ద పర్యటించారు. అనంతరం తాను ఏసీపీ నని ముఖానికి ఉన్న మాస్కు తీయడంతో అక్కడున్న వారంతా ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ సందర్భంగా పోలీసులకు పలు సూచనలు, సలహాలు చేశారు.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని గతంలోనే సిద్దిపేట పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ ఆదేశించారు. కాగా ఆదివారం రాత్రి పోలీసుల పనితీరును పరిశీలించడానికి సిద్దిపేట ఏసీపీ రామేశ్వర్ బైకుపై పర్యటించిన సమయంలో హెల్మెట్ ధరించలేదు. దీనిపై సిద్దిపేట జిల్లా ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాన్య ప్రజలు హెల్మెట్ పెట్టుకోకుంటే చలాన్లు వేసే పోలీసులు.. ఏసీపీకి చలాన్ ఎందుకు వేయలేదంటూ ప్రశ్నిస్తున్నారు. అంటే పోలీసులకు ఒక రూల్? సామాన్యులకు మరో రూలా అంటూ సోషల్ వీడియాలో ఏసీపీ పర్యటించిన వీడియోను షేర్ చేస్తూ కామెంట్లు చేస్తున్నారు.

# పనిగట్టుకుని నాపై కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారు




## ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

**మేడిపల్లి, మే25 (ప్రజాపాలన ప్రతినిధి) :** నా ఎదుగుదలను చూసి ఓర్వలేక నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తూ, కొందరు పనిగట్టుకుని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు టీఆర్ఎస్ కార్యకర్తగా దాదాపు 20 ఏళ్ల నుంచి ప్రజాజీవితంలో ఉన్న నేను ఏంటో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. నాపైన వచ్చిన వార్తలు తప్పుడు ఆరోపణలు అని ఎమ్మెల్యే ఖండించారు. కాప్రా మండలంలోని ప్రభుత్వ భూమి వివాదంతో నాకు ఎలాంటి సంబంధం లేదని, ఈ విషయంలో కొందరు పనిగట్టుకుని అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో అధికారులకు సహకరిస్తే తప్పు ఎలా అవుతుందని, ఎమ్మెల్యేగా నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను కాపాడవలసిన బాధ్యత నా పైన ఉందని తెలిపారు. అసలు నాపై న్యాయస్థానంలో ఆరోపణలు చేసిన వ్యక్తి ఎవరో కూడా నాకు తెలియదని, గతంలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు తొలగించే విషయంలో కబ్జాదారులు రెవెన్యూ అధికారుల పై దాడికి దిగడంతో పోలీసుల రక్షణ కల్పించాలని డిసిపిని కోరడం జరిగిందని తెలిపారు. ఎవరిపై ఎలాంటి దౌర్జన్యాలకు పాల్పడలేదని, ఎవరిని డబ్బులు డిమాండ్ చేయలేదని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ భూమి పరిరక్షణ విషయంలో రెవెన్యూ యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. చట్టాలను గౌరవించే నేను ఈ విషయాన్ని న్యాయస్థానంలో తేల్చుకుంటని, నా పై నిరాధారమైన అసత్య ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేసి, న్యాయస్థానంలో నా నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటానని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి ,టిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ లు వేముల సంతోష్ రెడ్డి ,వనం పల్లి గోపాల్ రెడ్డి, బన్నల ప్రవీణ్ ముదిరాజ్, బేతాళ బాల్రాజ్ ,పల్ల కిరణ్ కుమార్ రెడ్డి ,టిఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్ ,సాయి జైన్ శేఖర్, అరటికాయ భాస్కర్ ముదిరాజ్, చింతల నరసింహారెడ్డి, నంది కంటి శివ ,ఏనుగు సీతారాం రెడ్డి, వినీష్ రెడ్డి,జౌండ్ల ప్రభాకర్ రెడ్డి ,బాజీ భాష సాయి కుమార్ ,శ్రావణ్ రెడ్డి ,పల్లె నర్సింగ్ రావు, వేముల పరమేష్, స్వీట్ హౌస్ రాజు ఐలేష్ ,సూరం శంకర్, జెసిబి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలుకేంద్రాన్ని సందర్శించిన డీసీఎంస్ చైర్మన్



**పరిగి, మే 25, ప్రజా పాలన ప్రతినిధి :** ఉమ్మడి జిల్లా డీసీఎంస్ ఛైర్మెన్ కృష్ణరెడ్డి మంగళవారం దోమలోని వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి సేకరిస్తున్న వరి ధాన్యం విషయం పై దోమ సర్పంచ్ కె రాజిరెడ్డి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చైర్మన్ కు వివరించారు. దోమ కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యం మిల్ దగ్గర ఇక్కడి నుంచి పంపుతున్న ధాన్యం అక్కడ సకాలంలో ఆన్ లోడ్ కావడం ఆలస్యం అవుతుండడంతో ఇక్కడి కేంద్రంలో వరి కొనుగోలు ఆలస్యం జరుగుతుందని అక్కడి నుండి ధాన్యం తీసుకెళ్లే వాహనాలు సకాలంలో రావడం లేదని రైతులు పేర్కొంటున్న ఇబ్బందులను చైర్మన్ కు సర్పంచ్ రాజిరెడ్డి చెప్పగా, మీ గ్రామంలో లారిలు. డీసీఎంలు ఉంటే ధాన్యం తీసుకు వెళ్ళడానికి పెట్టండి అని చైర్మన్ చెప్పడం జరిగింది. అద్దె వాహనాలు అక్కడ ఆన్ లోడ్ త్వరగా కాకుంటే వాహన దారులు అద్దె ఎక్కువగా అడిగే విషయాన్నీ సైతం ప్రస్థావించారు. మిల్ యజమానులతో మాట్లాడి ధాన్యం త్వరగా ఇక్కడి నుండి తరలించే విదంగా కృషి చేయాలనీ సర్పంచ్ కె రాజిరెడ్డి చైర్మన్ కృష్ణరెడ్డి కి తెలిపారు. దోమ. లింగనపల్లి గ్రామాల్లో రైతులు పండించిన దాదాపు 50. వేల బస్తాలు ఉంటాయని ఇప్పటి వరకు 15.వేల బస్తాలు కూడా కొనుగోలు కాలేదని చెప్పారు. వర్షాలు కూడా వచ్చే ఆస్కారం ఉన్నందున రైతులు ఇబ్బందులు పడే విషయం పై ద్రుష్టి సారించాలని సర్పంచ్ చెప్పారు. ఈ కార్యక్రమం లో డీసీఎంస్ మేనేజర్ వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఖాజాపాషా,రైతులు పాల్గొన్నారు.

# కోవిడ్ బాధితులకు అండగా హరిప్రియమ్మ సేవా సమితి

## కోవిడ్ బాధితులకు అండగా హరిప్రియమ్మ సేవా సమితి



**ఖమ్మం. 25 ప్రజాపాలన ప్రతినిధి :** ఏజన్సీ నియోజకవర్గం అయిన ఇల్లెందు ఏరియాలో కోవిడ్ బాధితులకు హరిప్రియమ్మ సేవాసమితి బాసటగా నిలిచింది. స్థానిక ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పేరుతో టీఆరెస్ పార్టీ నేతలు. ముఖ్య కార్యకర్తలు సంయుక్తంగా సేవా సమితి ఏర్పాటు చేసికోవిడ్ బాధితులకు సేవలు అందిస్తున్నారు. ఎమ్మెల్యే అందించే ఆర్థిక సహకారంతో సేవా సమితి సభ్యులు ఐసోలేషన్ లో ఉంటున్న కరోనా బాధితులకు ఉచిత భోజన పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాధితులకు బోజనాలు అందించే కార్యక్రమాల్లో సైతం ఎమ్మెల్యే పాల్గొంటున్నారు. రాత్రుల్లో నిర్వహించే భోజన పంపిణి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దంపతులు హరిప్రియ. హరిసింగ్ నాయక్ పాల్గొంటున్నారు. అమ్మలా అన్నార్తులకు రెండు పూటల భోజనం అందిస్తున్నతీరును బాదితులు ప్రశంశిస్తున్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు... ఆపదలో ఉన్న వారికి పట్టెదన్నం పెట్టే వారిని నిజమైన ఆత్మీయులు అంటారు... ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ లితెలంగాణ రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్లి ఆదేశాల మేరకు కార్పోరేషన్లు మున్సిపాలిటీలోని పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటుచేసిన అన్నపూర్ణ క్యాంటీన్ స్పూర్తితో నియోజకవర్గ పరిధిలో కరోన బారినపడి చికిత్స నిమిత్తం ఐసోలేషన్ కేంద్రం లోని కరోనా బాధితుల ఆకలి తీర్చేందుకు కృషిచేస్తున్నామన్నారు. పార్టీ మండల కన్వీనర్ ఖంభంపాటి రేణుకా మాట్లాడుతు లాక్ డౌన్ వేళలో సుదూర ప్రాంతాల నుండి వచ్చి తమ వారికి భోజనాన్ని అందించే క్రమంలో ఎదురవుతున్న ఇబ్బందులను అవాంతరాలను గమనించిన ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వబి ఐసోలేషన్ కేంద్రం లో ఉంటున్న కరోనా బాధితులకు రెండు పూటలా ఉచిత భోజనాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు అయిన ఎమ్మెల్యే హరిప్రియమ్మ సేవా సమితి పట్టణ కమిటీలో సభ్యులుగా పరుచూరి వెంకటేశ్వరరావు, మేకల శ్యామ్, గుండా శ్రీకాంత్, పెండ్యాల హరికృష్ణ. మెరుగు కార్తీక్ గిన్నారపు రాజేష్. కుంట నవాబ్. సిరిమల్లె రాజు . నెమలి ధనలక్ష్మి. వున్నారు. మండలం కమిటీ లో సభ్యులుగా ఖమ్మంపాటి రేణుక, యలమద్ది రవి. దాస్యం ప్రమోద్ కుమార్, ఎస్కే గాజీ. పూనేం కమల. దేరంగుల పోషము. ఉరవకొండ ధనుంజయ్. నీలం రాజశేఖర్. బానోతు ధర్మ నాయక్, ఉన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్ల వినతి



**జన్నారం ,మే25, ప్రజాపాలన :** తమ సమస్యలు పరిష్కరించాలని టిఆర్ఎస్ కెవి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయంలోని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. గ్రామాలలో కరోనా నియంత్రణకు ఆశా వర్కర్లు కృషి చేస్తున్నారని వారన్నారు. తమకు ఉద్యోగ భద్రత లేదని, ప్రభుత్వం ఇచ్చే కనీస వేతనం కూడా రావడం లేదని వారు వాపోయారు. తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆశా వర్కర్లు కోరారు. ప్రభుత్వం అధికారులు స్పందించి ఆశా కార్యకర్తల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్కెవి ఆశా కార్యకర్తల సంఘం మంచిర్యాల అధ్యక్షులు కె. విజయ ,ఆకుల వాణి, శోభ, పద్మ, సుబ్రమణి తదితరులు పాల్గొన్నారు.

# మూడు డివిజన్లలో అభివృద్ధి పనులు



**బాలపూర్, ప్రజాపాలన ప్రతినిధి :** అభివృద్ధి కోసం ఎల్లప్పుడు తన సహకారం ఉంటాయని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాసగూడాలో 3వ డివిజన్ కార్పొరేటర్ రామిడి మాధురి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో నవారు జంగారెడ్డి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆమె మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అభివృద్ధి పనులు చేపట్టడం లో ఎప్పుడు వెనకడుగు వేయబోము అని, అభివృద్ధి కోసం తన సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డి ఇ అశోక్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, స్థానిక కార్పొరేటర్ రామిడి మాధురి వీరకర్ణ రెడ్డి, బీజేపీ నాయకులు రామిడి శుర్ణ కర్ణ రెడ్డి, కాలనీ వాసులు శ్రీనివాసులు, ఎన్ .రాజిరెడ్డి, జైహింద్ కుమార్, శ్రీ రామ్ రెడ్డి, శ్రావణ్ కుమార్, సుదర్శన్ గుప్త, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, కులకర్ణి, మధుసూదన్ రెడ్డి, విగ్నేశ్వర్ రెడ్డి, శశి వర్ధన్ రెడ్డి, రవితేజ పాల్గొన్నారు.

# చికిత్స పొందు వ్యక్తి మృతి



**పరిగి, మే 25 ప్రజాపాలన ప్రతినిధి:** క్రిమిసంహారక మందు సేవించి నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందు తూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా, మండల పరిధిలోని బట్ల సందరం గ్రామంలో చోటు చేసుకొంది. ఎసై రాజు తెలిపిన వివరాల ప్రకారం బట్ల సందరం గ్రామానికి చెందిన మేదరి రాఘవేందర్ (22) తండ్రి రాములు చేసిన అప్పు ఎలా తీర్చాలని మనస్థాపానికి లోనై క్రిమిసంహారక మందు సేవించి ఈనెల 20న క్రిమిసంహారక మందు సేవించాడు. ఉన్నత వైద్యం కోసం నగరంలోని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతు మంగళవారం మృతి చెందాడు. మృతడు తండ్రి రాములు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

# పటోళ్ల కౌశిక్ రెడ్డి సహాయ సహకారాలు ప్రజలకి ఎల్లప్పుడూ ఉండాలి



**బాలపూర్, ప్రజాపాలన ప్రతినిధి :** ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం పోలీస్ సిబ్బంది డ్యూటీ లో ఉన్నందుకు మధ్యాహ్న భోజనానికి ఏర్పాటు శివరాం రెడ్డి చేశారు. బాలపూర్ మండలం మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో లాక్ డౌన్ విధినిర్వహణలో వున్న వారికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని శివరాం రెడ్డి తన స్నేహితులతో కలిసి మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో చేశారు. శివరాం రెడ్డి మాట్లాడుతూ లాక్ డౌన్ విధించిన అప్పటి నుండి ప్రతి రోజు పటోళ్ల కౌశిక్ రెడ్డి గారి సహకారంతో 150 మందికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి, రోడ్లపై నిద్రిస్తున్న యాచకులు ఇతర రాష్ట్రాల నుంచి విచ్చేసి లాక్ డౌన్ లో ఎక్కడ పోకుండా ఉండే వారికి అందజేశారని చెప్పారు. లాక్డౌన్ లోనే తన జన్మదినోత్సవం రావడంతో అట్టి జన్మదినోత్సవాన్ని పూర్తిగా రద్దు చేసుకొని శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ అలసట లేకుండా ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తున్న మీర్ పేట్ పోలీస్ వారికి మంగళవారం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. మీర్పేట్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి , డి ఐ సత్యనారాయణ, ఎస్ఐ అనంత రాములు, ఎస్ఐ వెంకటరెడ్డి, ఎస్ ఐ మారయ్య, ఎస్ఐ ఉదయభస్కర్, తెరాస నాయకులు జిల్లెల ప్రభాకర్ రెడ్డి, ఎస్. సాంబశివ, చిత్రం సాయికుమార్ , తీగల సతీష్, భరత్ కుమార్, పూర్ణ చందర్ రెడ్డి, సుజిత్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్పూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహ క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహ క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహ క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహ మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహ సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహ వాణి: స్నేహ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహ మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహ స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహ టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహ హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 26, మే 2021

# చరిత్రపై చెరిగిపోని సంతకం

కేంద్రంలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చి బుధవారంతో ఏడేళ్ల పూర్తవుతాయి. కరోనా మూలంగా దేశం అతలాకుతలం అవుతున్న నేపథ్యంలో ఈ సందర్భంగా విజయోత్సవాలు జరుపకూడదని, ప్రజల బాధల్లో పాలుపంచుకుని సేవా కార్యక్రమాలను ఉధృతంగా నిర్వహించాలని బీజేపీ అధిష్ఠానవర్గం పార్టీ నేతల్ని, కార్యకర్తల్ని ఆదేశించింది. తనను తాను ఒక ప్రధాన సేవకుడుగా భావించుకునే ఒక ప్రధానమంత్రిని దేశానికి సమర్పించిన భారతీయ జనతాపార్టీ తనను తాను ఒక రాజకీయ పార్టీ కన్నా ఒక సేవా సంస్థగానే ఎప్పుడూ భావించుకుంటుంది. పార్టీ ప్రయోజనాలకంటే దేశ ప్రయోజనాలకు, రాజకీయాలకంటే ప్రజా సేవకూ ఎప్పుడూ ప్రాధాన్యతనిచ్చింది కనుకనే ఇవాళ దేశంలో బిజెపి 18 కోట్ల మంది సభ్యులతో అతి పెద్ద పార్టీగా కొనసాగుతోంది. అణగారిన వర్గాలకు బిజెపి సాధికారిత కల్పించింది కనుకనే ప్రస్తుత లోక్‌సభలో బిజెపిలో మరే పార్టీ కంటే ఎక్కువగా 113 మంది ఓబీసీలు, 53 మంది దళితులు, 43 మంది గిరిజనులు సభ్యులుగా ఉన్నారు. విదేశీ రేటింగ్‌ల ఆధారంగా ఈ దేశ ప్రజల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆదరణ తగ్గిపోయిందని ప్రచారం చేస్తున్న వారు, మోదీని 60 శాతానికి పైగా ప్రజలు ఆదరిస్తున్నారని ఆ రేటింగ్‌లు చెప్పిన విషయాన్ని మరచిపోకూడదు. మరి మోదీకి ప్రత్యామ్నాయంగా ప్రతిపక్ష నేతల్లో ఎవరి రేటింగ్ అయినా ఎంత మాత్రమైనా పెరిగిందని ఏ విదేశీ సంస్థ అయినా చెప్పిందా? మోదీ దరిదాపుల్లోకి ఏ ప్రతిపక్ష నేత కూడా సమీప భవిష్యత్‌లో వచ్చే అవకాశాలు లేవని దేశ ప్రజలకు బాగా తెలుసు.

నిజానికి మోదీ రెండవసారి అధికారంలోకి వచ్చే ముందు కూడా ఆయన రేటింగ్ పడిపోయిందని, ఆయన పూర్తి మెజారిటీ సాధించలేరని ప్రత్యర్థులు ముమ్మర ప్రచారం చేశారు. అయితే దేశ ప్రజలు మోదీయే ప్రధానమంత్రి పదవిలో కొనసాగాలని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా బిజెపి ఓట్ల శాతం 31 నుంచి దాదాపు 40 శాతానికి పెరిగితే, కాంగ్రెస్ ఓట్ల శాతం 19కి పడిపోయింది. లోక్‌సభ ఎన్నికల్లో రెండు సార్లు అత్యధిక మెజారిటీతో గెలిచి అధికారంలోకి వచ్చిన ఏకైక కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా మోదీ రికార్డు సృష్టించారు. స్వతంత్ర భారతదేశంలో జన్మించి ప్రధానమంత్రి అయిన తొలి నేత అయిన నరేంద్రమోదీ ప్రతి బాధ్యతనూ సుదీర్ఘకాలం సమర్థంగా నెరవేర్చగల నాయకుడినని నిరూపించుకున్నారు. చిన్నతనంలోనే రామకృష్ణ మిషన్‌లో పనిచేసి సన్యాసం స్వీకరించాలనుకున్న మోదీ అక్కడ ఒక స్వామీజీ సలహా మేరకు ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో చేరారు. 1972 నుంచి దాదాపు 15 సంవత్సరాల సుదీర్ఘకాలం ఆర్‌ఎస్‌ఎస్‌లో పనిచేసిన తర్వాతే ఆయన 1987లో గుజరాత్‌లో బిజెపి సంస్థాగత కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన విషయం మరిచిపోరాదు. మరో 14 సంవత్సరాలు పార్టీలో సమర్థంగా పనిచేసినందువల్లే ఆయనను 2001లో ముఖ్యమంత్రి పదవి వరించింది. నాలుగుసార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 13 సంవత్సరాలు సమర్థంగా పాలించారు. బీజేపీకి ఆ రాష్ట్రంలో తిరుగులేకుండా చేసిన తర్వాతే 2014లో ఆయనకు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం లభించింది. ప్రధానమంత్రిగా కూడా ఆయన సుదీర్ఘకాలం పాలించి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చగలుగుతారనడంలో సందేహంలేదు.

కరోనా రెండో ప్రభంజనంలో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్న విషయాన్ని ఎవరైనా అంగీకరించకతప్పదు. అయితే ఈ విషాదానికి పూర్తి బాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదేననడం సబబేనా? ఆరోగ్య, వైద్య మౌలిక వసతుల నిర్మాణంలో కాంగ్రెస్ ఆరు దశాబ్దాల పాలన ఏం సాధించింది, మోదీ ఏ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు? కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలోనూ, సోనియా నియోజకవర్గం రాయబరేలీలో కేవలం రెండు ఎయిమ్స్ ఆసుపత్రులు నెలకొల్పితే వాజపేయి హయాంలో ఆరు ఎయిమ్స్ ఆసుపత్రులు నెలకొల్పారు, ఇక మోదీ హయాంలో ఏకంగా దేశంలో వివిధ ప్రాంతాల్లో 14 ఎయిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం చేపట్టారు. 50 కోట్ల మందికి పైగా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయాలు అందించేందుకు చేపట్టిన ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు అమలుచేశారు. కరోనా మహమ్మారి పూర్తిగా తగ్గిన తర్వాత ఇలాంటి అనేక నిర్ణయాలపై సమీక్షించడం అవసరమే. అయితే గడచిన ఏడు సంవత్సరాల్లో నరేంద్ర మోదీ దేశ పాలనలో సాధించిన అనేక విప్లవాత్మక మార్పులను చరిత్రపుటల్లోంచి చెరిపివేయలేం. మొత్తం పరిపాలన తీరులోనూ, సంక్షేమ కార్యక్రమాల అమలులోనూ దేశంలో చెప్పుకోదగ్గ మార్పు జరిగిందని మోదీ విమర్శకులు సైతం అంగీకరిస్తారు. మోదీ హయాంలో లక్షలాది కోట్లతో భారీ ఎత్తున చేపట్టిన మౌలిక సదుపాయాల గురించి, రహదారులు, రైల్వేలు, వంతెన నిర్మాణాల గురించి ఇక్కడ ప్రస్తావించడం లేదు కాని ఉజ్జ్వల యోజన ద్వారా మహిళలకు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు, ఇంటింటికీ నీటి సరఫరా, 42.20 కోట్ల జనధన్ ఖాతాల్లో 14.5 లక్షల కోట్ల రూపాయల బదిలీ, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద లక్ష కోట్ల పంపిణీ, అందరికీ ఇళ్లు వంటి అనేక పథకాలు ప్రజల జీవన ప్రమాణాలు పెంచాయో లేదో గణాంక వివరాలు స్పష్టం చేస్తాయి. 17 రకాల పన్నుల్ని ఒకే పన్నులో మేళవించి, దేశంలో సంక్లిష్ట పన్ను చట్టాలకు ఒక పెన్నుపోటుతో చరమగీతం పాడిన జీఎస్టీ దేశంలో జరిగిన అత్యంత విస్తృతమైన పన్ను సంస్కరణ కాదని ఎవరు చెప్పగలరు? లక్షలాది కోట్లను బ్యాంకులకు ఎగవేత వేసిన కంపెనీల ఆట కట్టించేందుకు మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దివాలా, ఖాయిలా కోడ్ నిరర్థక ఆస్తులను పెద్ద ఎత్తున తగ్గించిన విషయం కూడా ఇవాళ గణాంక వివరాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ దేశాన్ని స్వచ్ఛ భారత్‌గా మార్చేందుకు ఒక ఉద్యమ స్థాయిలో చేస్తున్న ప్రచారం, చేపట్టిన కార్యక్రమాలు కోట్లాది ప్రజల్లో స్ఫూర్తి నింపిన విషయాన్ని ఎవరూ కాదనలేరు. గత ప్రభుత్వాలు కలలో కూడా సాహసించలేని ఎన్నో కార్యక్రమాలను మోదీ చేపట్టారు.

జమ్మూ–కశ్మీర్‌లో ఆర్టికల్ 370ను రద్దు చేసి ఆ రాష్ట్రం దేశంలో అంతర్భాగమని ప్రకటించేందుకు ఎవరైనా సాహసించారా? దశాబ్దాలుగా రగులుతున్న అయోధ్య సమస్య మోదీ హయాంలోనే అంతమై ఒక అద్భుతమైన రామమందిర నిర్మాణం సాకారమవుతుందని ఎవరైనా ఊహించారా? లక్షలాది ముస్లిం మహిళల జీవితాలతో నిత్యం చెలగాటమాడుతున్న ట్రిపుల్ తలాఖ్‌ను రద్దు చేసి ఈ దేశంలో ప్రజలందరూ సమానమే అని గతంలో ఎవరు ప్రకటించగలిగారు? ఈ దేశంలో మెజారిటీ ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక నేత నరేంద్ర మోదీయే. అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తున్నందు వల్లే ప్రజలు ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. ఆయనకు సమ ఉజ్జీ కాగలిగిన నేత ప్రతిపక్షాల్లో ఇప్పుడే కాదు, సమీప భవిష్యత్ లోనూ ఉద్భవించే అవకాశాలు లేవన్న సత్యం వారికి బాగా తెలుసు.

## కల్లోల క్షణాలు

ఈ పిట్ట
పిడికెడన్నా లేదు..
నడి రేయి నుంచే
దూరిపోతోంది చెవుల్లోకి
కర్ణకఠోరంగా..!

నాలుగు గింజలన్నా పట్టని
ఆ బుజ్జి పొట్ట
ఇన్ని ప్రకంపనలను
ఎట్లా పుట్టిస్తుందో
చెట్టు చెట్టంతా
ప్రతిధ్వనిస్తోంది దీని ధాటికి..!

దాని గొంతున
ఆ కీస్ పిట్టని మా బుజ్జోడే
ఇరికించినట్టున్నడు
తారాస్థాయికి రెచ్చిపోయి
గాత్ర కచేరీ చేస్తోంది పొద్దెరగని ఆత్రంతో
భయం గుప్పిట్లోంచి ఇప్పుడిప్పుడే
సొమ్మసిల్లిన
నిశ్శబ్ద నీరవ నగరం బెంబేలెత్తుతోంది

ఇది వసంత పులకింత
ఎంతమాత్రమూ కాదు ఆ గొంతున
మార్దవమూ మాధుర్యమూ లేదు
ఈ హెచ్చరికా సందేశమ్ ఏమిటో
ఎవరైనా విచ్చి చెపితే బాగుండు

'ఇన్నోళ్లెవరో..ఇననోళ్లేవరో 'అంటూ
డప్పు సప్పుడు కొట్టే
మాపల్లె అంకూస్ కన్నా
వాటంగా చాటింపేస్తుందీ వసపిట్ట
దాని భాష అర్థం కాదుగానీ,
ఏదో లోతైన గంభీర భావనే..!

అవునూ..
పుట్టలనీ..పిట్టలనీ ప్రేమించే నేనేనా..
బుజ్జి ప్రాణి మీద ప్రేలాపనలు
విధి వైపరీత్యమేమో..!
గత కొన్నాళ్ల నుంచీ
కునుకే కరువైన బికారులం

చితిమంటల కమురు వాసన
మనసుపొరల్లోంచి కదలడమే లేదు
అనాద దేహాల క్యూలు
దహనవాటికా ప్రాంగణంలోనే కాదు
కంటి గూటిలో వరుసగానే
నదీ ప్రవాహంలో
కొట్టుకుపోతున్న శవాలగుంపు

కుక్కలు పీక్కుతింటున్న..
పార్థివ దేహాల కాళ్ళూ చేతులు
బంధుమిత్రులొక్కరుగా కనబడని శత్రువుకు
చిక్కి
నిష్క్రమిస్తున్న వేళ
నిన్నెలా ఆస్వాదిస్తానే పక్షినేస్తమా
దుఃఖిత మానవిని మన్నించవే..!


– నాంపల్లి సుజాత
9848059893

# చరిత్ర నిర్మాతలు, నడుస్తున్న చరిత్ర

కరోనా మహమ్మారి విజృంభణతో మన ఆర్థిక, సామాజిక రంగాలు అతలాకుతలమై పోతున్నాయి. దేశ విభజన అనంతరం మనం ఎదుర్కొంటున్న భీకర సంక్షోభమిది. జాతి హితవరుల మాట వినే ప్రభుత్వమూ, పాఠాలు నేర్చుకునేందుకు చరిత్రను వినే ప్రభుత్వమూ ఇప్పుడు మనకు కావాలి. ఆ సర్కారు ఒక పార్టీ లేదా ఒకే మతం, మరీ ముఖ్యంగా ఏకైక నాయకుని ప్రయోజనాలకు మాత్రమే ప్రాధాన్యమిచ్చేదిగా ఉండకూడదు. జాతి శ్రేయస్సును అవిభాజ్యంగా భావించేదై ఉండాలి. అటువంటి ప్రభుత్వాన్ని మనం ఎప్పుడు పొందుతాం, అసలు పొందుతామా లేదా అన్న దానిపైనే మన సమున్నత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య భవిష్యత్తు ఆధారపడి ఉంది.

విధాన నిర్ణయాలు తీసుకోవడంలో విస్తృతస్థాయిలో సంప్రదింపులు జరపడం ప్రజాస్వామ్య పాలకుల లక్షణం. అటువంటి ఉత్తమ మార్గాన్ని అనుసరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తిచేస్తూ సరిగ్గా ఏడాది క్రితం (2020 ఏప్రిల్) న్యూఢిల్లీ కేంద్రంగా వెలువడే ఒక జాతీయ దినపత్రికలో నేనొక వ్యాసం రాశాను. 'కరోనా కార్చిచ్చు నేపథ్యంలో దేశం తీవ్ర సవాళ్ల నెదుర్కొంటోంది. దేశ విభజన అనంతరం మనం ఎన్నడూ చూడని సంక్షోభమిది.

మహమ్మారి మూలంగా కోట్లాదిమంది ప్రజలు ఇప్పటికే తీవ్ర యాతనలు, సమస్యలను చవిచూస్తున్నారు. అవి మరింతగా పెరిగేవే కాని తగ్గేవి కావు. ఇటువంటి విషమ పరిస్థితుల్లో సామాజిక విశ్వాసాన్ని పునరుద్ధరించడం, ఆర్థికవ్యవస్థ పునర్నిర్మాణం ఒక వ్యక్తి, అతనికి విశ్వాసపాత్రులయిన కొద్దిమంది సలహాదారుల శక్తి సామర్థ్యాలకు మించిన పని' అని నేను ఆ వ్యాసంలో స్పష్టం చేశాను. సవాళ్లను అధిగమించేందుకు కొన్ని సిఫారసులు కూడా చేశాను. 'కాంగ్రెస్ పార్టీకి చెందిన వారైనప్పటికీ, సంక్షోభాల నిర్వహణలో అపార అనుభవమున్న మాజీ ఆర్థికమంత్రులను ప్రధానమంత్రి సంప్రదించి తీరాలి. ఆర్థికశాఖ మాజీ కార్యదర్శులు, ఆర్బీఐ మాజీ గవర్నర్ల సలహాలను కూడా తీసుకోవాలి. నార్త్‌బ్లాక్ (ఆర్థికమంత్రిత్వ శాఖ నెలవు)లోని ప్రస్తుత ఆర్థికవేత్తల కంటే రైతుల, రైతుకూలీల సమస్యలపై సమగ్ర అవగాహన ఉన్న మాజీ ఆర్థికవేత్తలతో కూడా ప్రభుత్వం సమాలోచనలు జరపాలి. వైద్యనిపుణుల సహాయసహకారాలతో ఎయిడ్స్ సంక్షోభాన్ని అదుపు చేసిన, పోలియోను నిర్మూలించిన ఆరోగ్యమంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శులను కూడా కరోనాపై యుద్ధంలో భాగస్వాములను చేసుకోవాల'ని సూచించాను.




అనుభవం ప్రాతిపదికన కాకుండా, ఒక ఆశాభావంతోనే నేనలా రాశాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే నిపుణుల అభిప్రాయాల పట్ల తన తిరస్కార వైఖరిని స్పష్టంగా వ్యక్తం చేశారు. తనకు హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో కంటే హార్డ్‌వర్క్ (కష్టపడి పనిచేయడం)లోనే నమ్మకముందని వ్యాఖ్యానించడం ద్వారా నిపుణుల పట్ల తన ధిక్కారాన్ని ఆయన సైద్ధాంతికంగా వ్యక్తం చేశారు. ఇక ఆచరణాత్మకంగా ఎలా చూపారన్న దానికి నోట్లరద్దు లాంటి వినాశక ఆర్థికప్రయో గాలే తార్కాణం. తనకు సలహాదారులుగా ఉన్న ఆర్థికవేత్తల హెచ్చరికలను సైతం ఖాతరు చేయకుండా నోట్లరద్దు నిర్ణయాన్ని ఆయన తీసుకున్నారు. ఇతర పార్టీలకు చెందిన నాయకుల పట్ల అడ్డు అదుపూలేని శతృత్వవైఖరిని చూపడమే మోదీ నైజంగా కన్పిస్తోంది. విపక్షనేతల పట్ల ఒక అహంకృత తూష్ణీంభావాన్ని ఆయన తరచు ప్రదర్శించడం కద్దు.

న్యూఢిల్లీ దినపత్రికలో నేను వ్యాసం రాశాక, ఈ ఏడాది కాలంలో మోదీలోని ఆ రెండు లక్షణాలు పలుమార్లు వ్యక్తమ య్యాయి. వాటితో పాటు మరో లక్షణం –వ్యక్తిగత పేరు ప్రతిష్ఠలను తిరుగులేని విధంగా పెంపొందించుకోవడం– కూడా ఆయన మాటలు, చర్యలలో బాగా ద్యోతకమయింది. మోదీ డాంబికానికి రెండు చర్యలను నిదర్శనాలుగా చెప్పవచ్చు. అవి: ప్రతి వాక్సినేషన్ సర్టిఫికెట్‌పై తన ఫోటో ఉండేలా చేయడంబీ దేశంలో అతి పెద్ద క్రికెట్ స్టేడియంకు నరేంద్ర మోదీ స్టేడియంగా పునఃనామకరణం చేసేందుకు ఆమోదించడం. ఈ ఆమోదం ద్వారా, తమ జీవితకాలంలోనే తమ పేరిట ఒక క్రీడాస్థలాన్ని చూసుకోవడానికి తహతహలాడిన ముస్సోలినీ, హిట్లర్, స్టాలిన్, గడాఫీ, సద్దాం సరసన మోదీ కూడా చేరారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో సాధికార నిపుణుల సలహాలను తీసుకోవాలని ఏడాది క్రితం ప్రధానమంత్రికి నేను విజ్ఞప్తి చేసినప్పుడు నా ప్రతిపాదనలోని ఆదర్శవాదానికి నా వృత్తిగత నేపథ్యమే ప్రేరణ అయింది. ఒక చరిత్రకారుడిగా భారతీయ ప్రధానమంత్రులు తమ అభిమాన దురభిమానాలను పక్కన పెట్టి ప్రతిపక్ష నాయకుల సహాయ సహకారాలను కోరి స్వీకరించిన దృష్టాంతాలు ఎన్నో నాకు తెలుసు. వాటిలో కొన్నిటిని ప్రస్తావిస్తాను. 1960వ దశకంలో ప్రచ్ఛన్నయుద్ధం ప్రచండంగా చెలరేగుతున్నప్పుడు పాశ్చాత్యదేశాలకు పంపిన శాంతి ప్రతినిధుల బృందానికి నాయకత్వం వహించమని రాజాజీని నెహ్రూ అభ్యర్థించడంబీ

1970–71లో తూర్పు పాకిస్థాన్‌లో పాక్ సైన్యం అమానుష కృత్యాలతో తలెత్తిన శరణార్థుల సంక్షోభం గురించి ప్రపంచాన్ని అప్రమత్తం చేయమని జయప్రకాశ్ నారాయణ్‌ను ఇందిరాగాంధీ అభ్యర్థించడం 1994లో ఐక్యరాజ్యసమితిలో కశ్మీర్ సమస్యపై మన వాదనలు నివేదించేందుకు భారత ప్రభుత్వ ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించమని అటల్ బిహారీ వాజపేయిని పీవీ నరసింహారావు అభ్యర్థించడం. ఇవన్నీ మన ప్రధానమంత్రుల విశాల దృక్పథానికి ప్రశంసనీయమైన దృష్టాంతాలు. ఇప్పటికీ చారిత్రక ప్రాధాన్యమున్న ఆదర్శ ఉదాహరణలు. వీటన్నిటి కంటే మరింత ప్రశంసనీయ మైన, ఆదర్శప్రాయమైన దృష్టాంతం మరొకటి ఉంది. అది స్వాతంత్ర్య వేళ జాతీయప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం. ఆనాటి పరిస్థితుల తీవ్రతను అర్థం చేసుకున్న జవహర్ లాల్ నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్ పార్టీలకు అతీతంగా పాలనాదక్షులైన వ్యక్తులకు ప్రభుత్వంలో స్థానం కల్పించారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అప్పటికి రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శిస్తుండేవారు. అయినప్పటికీ స్వతంత్ర భారత తొలి ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆయన్ని నెహ్రూ, పటేల్ ఆహ్వానించారు. కాంగ్రెస్‌ను రాజకీయంగా వ్యతిరేకించిన శ్యామప్రసాద్ ముఖర్జీ, ఆర్‌కె షణ్ముగం చెట్టిని కూడా జాతీయప్రభుత్వంలో చేర్చుకున్నారు. ఇలా కాంగ్రెసేతర నాయకులను మంత్రి పదవులలో నియమించడం ద్వారా స్వతంత్ర భారత తొలి ప్రధానమంత్రి, ప్రథమ హోంమంత్రి తమ సొంత ఇష్టాయిష్టాలకు కాకుండా జాతిశ్రేయస్సుకు అగ్ర ప్రాధాన్యమిచ్చారు. కష్టపడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని అన్నివిధాల సమున్నతం చేసుకోవాలనే లక్ష్యంతోనే వారు ఇలా అత్యంత ఉదారంగా, విశాలభావంతో వ్యవహరించారు. అధికారంతో పాటు వచ్చే అహంకారానికి ఏ మాత్రం తావివ్వకుండా, దేశభక్తి నిర్దేశించే వినమ్రతను నెహ్రూ, పటేల్ పరిపూర్ణంగా పాటించారు.

ఏడాది క్రితం న్యూఢిల్లీ దినపత్రికలో నేను వ్యక్తం చేసిన అభిప్రాయాలు కొద్దిరోజుల క్రితం కోల్‌కతా నుంచి వెలువడే ఒక పత్రిక సంపాదకీయంలో ప్రతిధ్వనించా యి. 'సంక్షోభం తీవ్రమైనది. ఒక విషక్రి మితో యావత్ జాతి యుద్ధం చేస్తోంది. ఈ విషమ పరిస్థితుల్లో ప్రభుత్వం సహకా రపూరిత దృక్పథాన్ని అనుసరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వమూ, ప్రతిపక్షాలు సహకార వైఖరితో వ్యవహరిం చడం ద్వారా గతంలో దేశం ఆరోగ్య, రాజకీయ, ఆర్థిక సంక్షోభాలను అధిగమిం చాయి. ఆ ఉదాత్త చరిత్ర నుంచి ప్రస్తుత పాలకపక్షం భారతీయ జనతాపార్టీ పాఠా లు నేర్చుకోకపోవడం ఎంతైనా శోచనీ యం. సమాఖ్య స్ఫూర్తిని దృఢతరం చేయా లి. ప్రతిపక్షాల పట్ల రాజీ వైఖరి చూపాలి. దేశ పాలనలో అపార అనుభవమున్న నాయకులు విపక్షాలలో చాలామంది ఉన్నారు. ఈ కష్టకాలంలో వారి సేవలను సద్వినియోగం చేసుకోవాల'ని పేర్కొంది.

మోదీ ప్రభుత్వం ఇటువంటి వివేకాన్ని ప్రదర్శించి పార్టీలకు అతీతంగా పౌరుల మధ్య పరస్పర విశ్వాసం, సంఘీభావాన్ని పెంపొందిస్తుందా అన్నది పూర్తిగా మరో విషయం. కరోనా విషక్రిమితో దేశప్రజలు యుద్ధం చేస్తున్న తరుణంలోనే నరేంద్రమోదీ వ్యక్తిపూజ కూడా బాగా పెరిగిపోయింది. అలాగే ప్రతిపక్షాలతో ప్రధానమంత్రి సంఘర్షణాత్మక ధోరణులు కూడా ఇతోధికమయ్యాయి. కేంద్రమంత్రులు, బీజేపీ ఎంపీలు విపక్ష నాయకుల పట్ల విషం కక్కుతున్నారు. మహారాష్ట్ర, ఢిల్లీ ముఖ్యమంత్రులపై వారు వర్షిస్తున్న విమర్శలే ఇందుకు తార్కాణాలు. ఢిల్లీ, ముంబై మన మహానగరాలు. ఒకటి దేశ రాజధాని. రెండోది మన ఆర్థిక రాజధాని. రెండు నగరాలలోనూ కోట్లాది ప్రజలు నివసిస్తున్నారు.

ఈ రెండు నగరాలు బీజేపీయేతర రాజకీయపక్షాల పాలనలో ఉన్నాయనే కారణంగా ఆ నగరాలవాసులు కొవిడ్‌తో మరింతగా యాతనలు పడాలని కోరుకోవడం ఎటువంటి దేశభక్తి? ఇటువంటి ధోరణులు బీజేపీ సామాజిక మాధ్యమాల దళాలకే పరిమితమయితే పెద్దగా కలవరపడనవసరం లేదు. అయితే కేంద్రప్రభుత్వంలోని అత్యంత శక్తిమంత మైన వ్యక్తులే ఇటువంటి వైఖరిని చూపడం శోచనీయం. ఈ ఏడాది కాలంలో కేంద్ర హోంమంత్రి చేసిన ప్రయాణాలను పరిశీలిస్తే ఆయన అగ్రప్రాధాన్యాలు ఏమిటో విశదమవుతాయి. అవి: పశ్చిమ బెంగాల్‌లో తమ పార్టీని అధికారంలోకి తీసుకురావడంబీ మహారాష్ట్రలోనూ తమ పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకురావడం. ఈ రెండూ ఆయన మంత్రిత్వశాఖకు సంబంధించిన అంశాలు కావు. అయినప్పటికీ తన అధికారిక విధుల కంటే ఈ లక్ష్యాల పరిపూర్తికే కేంద్ర హోంమంత్రి ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తాను భావించేదే ముఖ్యమని విశ్వసిస్తున్నారు! ఈ నెల 17న అసన్‌సోల్‌లో ఒక ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ ఆయన చేసిన ఒక వ్యాఖ్యే అందుకు నిదర్శనం. 'మైనె ఐసీ సభా పెహ్లె బార్ దేఖీ హై' (ఒక ర్యాలీలో ఇంతమంది పాల్గొనడాన్ని నేను ఎన్నడూ చూడలేదు) అని ఆయన గొప్పగా చెప్పుకున్నారు ఒక భారతీయ రాజకీయవేత్త ఇంత అనుభూతి రాహిత్యంతోనూ, నిర్దయతతోనూ మాట్లాడడాన్ని మనం ఇంతకు ముందెన్నడైనా చూశామా? ఏప్రిల్ 17 నాటికి కరోనా రెండో దఫా విజృంభణ ముమ్మరమయింది. రోగులతో ఆసుపత్రులు, శవాలతో శ్మశానాలు కిక్కిరిసిపోసాగాయి. అయినప్పటికీ మన ప్రధానమంత్రి 'చూడండి, నా ఉపన్యాసాన్ని వినేందుకు ఎంతమంది వచ్చారో' అంటూ బడాయికి పోయారు!

కరోనా మహమ్మారి దఫాదఫాలుగా విజృంభిస్తుండడంతో మన ఆర్థిక, సామాజికరంగాలు అతలాకుతలమై పోతున్నాయి.

దేశ విభజన అనంతరం మనం ఎదుర్కొంటున్న భీషణ సంక్షోభమిది. జాతి హితవరుల మాటను వినడాన్ని నేర్చుకునే ప్రభుత్వమూ, పాఠాలు నేర్చుకునేందుకు చరిత్రను వినే ప్రభుత్వమూ ఇప్పుడు మనకు కావాలి. ఆ సర్కారు ఒక పార్టీ లేదా ఒకే మతం, మరీ ముఖ్యంగా ఏకైక నాయకుని ప్రయోజనాలకు మాత్రమే ప్రాధాన్యమిచ్చేదిగా ఉండకూడదు. జాతిశ్రేయస్సును అవిభాజ్యంగా భావించేదై ఉండాలి. అటువంటి ప్రభుత్వాన్ని మనం ఎప్పుడు పొందుతాం, అసలు పొందుతామా లేదా అన్న దానిపైనే మన సమున్నత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య భవిష్యత్తు ఆధారపడి ఉంది.

## కోరుట్లలో తెలంగాణ రైతు గోస - బీజేపీ దీక్ష

### కోరుట్ల బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఇందురి తిరుమల వాసు



**కోరుట్ల,మే 25 (ప్రజపాలన ప్రతినిధి):** రైతులు పండించే వరిధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్న ప్రభుత్వం పై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,నిజామబాద్ ఎంపీ అరవింద్ ,జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్యనారాయణ పిలుపు మేరకు రైతులకు మద్దతుగా దీక్ష చేయడం జరిగిందని కోరుట్ల పట్టణ మాజీ అధ్యక్షుడు ఇందూరి తిరుమల వాసు తెలిపారు. అకాల వర్షాలతో రైతు వ్యవసాయ మార్కెట్లకు ధాన్యాన్ని తీసుకెళ్లి 15 రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయడం లేదని, తప్ప తలు పేరుతో రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల వాసు మాట్లాడుతు ధాన్యం కొనుగోలును యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, తడిసిన రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించాలి.తప్ప ,తరుగు పేరుతో రైతులను వేధించడం ఆపాలి,రైతు రుణమాఫీ అమలు చేయాలి, రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సబ్ డివిజన్ ఆఫీసు ప్రాంగణంలో అప్పయ్య సంతాప సభ



**మధిర, ప్రజా పాలన ప్రతినిధి :** 25వ తేదీమధిర సబ్ డివిజన్ పరిధిలోని ఇల్లెందుల పాడు సబ్ స్టేషన్ లో ఆపరేటర్ (ఆర్టిజన్)గా విధులు నిర్వహిస్తున్న రామాల అప్పయ్య కరొనా వ్యాధితో గత రాత్రి స్వర్గస్తులైనారు. ఈ సంధర్భంగా సబ్ డివిజన్ ఆఫీసు ప్రాంగణంలో పురుషోత్తం ఆధ్వర్యం లో సంతాప సభ ఏర్పాటు చేసారు. విధి నిర్వాహణలో విద్యుత్ కార్మికుడు కరోనా సోకి మరణించడం చాలా భాదాకరం అని, అప్పయ్య కుటుంబీ కులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ, ప్రతి విద్యుత్ కార్మికుడు ప్రాధమిక కరోనా నియంత్రణ చర్యలు పాటిస్తు ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు 24 గంటల కరెంటు ఇచ్చే విషయములో రాజీ పడకుండా విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ సంతాప సభ కార్యక్రమంలో రూరల్ సెక్షన్ నాగేశ్వరరావు, పట్టణ శరత్, వెంకట నరసయ్య సబ్ డివిజన్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

కరోనా తో మరణించిన వారి

## దహన సంస్కారాలు మున్సిపాలిటీ వారే ఉచితంగా నిర్వహించాలి

### సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవి



**మధిర, ప్రజా పాలన ప్రతినిధి :** 25వ తేదీమధిర మున్సిపాలిటీ పరిధిలో కరోనా తో మరణించిన వారికి అయ్యే దహన సంస్కారాల ఖర్చును భరించలేని స్థితిలో మృతుల కుటుంబాలు తీవ్ర మనోవేదన కుగురవుతున్నారు. అస్సలే హాస్పిటల్, మందుల ఖర్చులు భరించలేక అప్పుల పాలవుతున్న పేద మధ్య తరగతి కుటుంబాలు దహన సంస్కారాలకోసం మళ్ళీ మళ్ళీ అప్పులు చేయాల్సిన దవుర్భాగ్య పరిస్థితి లో అల్లాడుతున్నారు. దయచేసి మధిర మున్సిపల్ చైర్మెన్ లత గారిని వైస్ చేర్మెన్ విద్యాలత గారిని పాలకవర్గ సభ్యులకు చేతులు జోడించి చేయు విన్నపము. కరోనాతో పోరాటంలో ఆర్ధికంగా చితికి పోయి అల్లాడిన కుటుంబాలకు కాస్త మనోధైర్యం కల్గించడం కోసం మన రాష్ట్రంలో అనేక స్థానిక సంస్థలు ముందుకొచ్చి బాధిత కుటుంబాలకు మనోధైర్యం నింపుతున్నారు. మనసున్న మధిర మున్సిపాలిటీ పాలకవర్గం కరోనా తో మరణించిన వారికి మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో ఉచిత దహన సంస్కారాలు నిర్వహించాలని కరోనా బాధిత కుటుంబాల పక్షాన చేర్మెన్ గారిని పాలకవర్గ సభ్యులను కోరుతున్నాము .

## గ్రామ ప్రజల బాగోగులు తమపై ఉన్నదనే సంకల్పంతో...



**బీరుపూర్, మే 25 (ప్రజాపాలన ప్రతినిధి):** బీరుపూర్ గ్రామంలో కట్టక్రింది గూడెం అయిన ఎస్టీ కాలనీలో తట్ల రాజవ్వ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మరణించింది. కరోనా భయంతో వైకుంఠ దామనికి తీసుకెళ్లడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో గ్రామ సర్పంచ్ గర్షకుర్తి శిల్ప గ్రామ పంచాయతీ ట్రాక్టర్ కేటాయించిన కూడ ఎవరు ట్రాక్టర్ నడపడానికి ముందుకు రాకపోవడంతో.. గ్రామ ప్రజల బాగోగులు బాధ్యతలు తమపై ఉన్నదన్న దృఢ సంకల్పంతో.. గ్రామ సర్పంచ్ భర్త గర్షకుర్తి రమేష్ ముందుకు వచ్చి మృతదేహాన్ని టాక్టర్ లో తీసుకెళ్లి దహన సంస్కరణాల కారేక్రమాలను పూర్తి చేశారు.

# పేద ప్రజలకు వరంలాంటిది కల్యాణలక్ష్మి పథకం

### మంత్రి మల్లారెడ్డి మేయర్ జక్క వెంకట్ రెడ్డి



**మేడిపల్లి, మే25 (ప్రజాపాలన ప్రతినిధి) :** కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం పేద ప్రజలకు వరంలాంటిదని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి,పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి తెలిపారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 39 మంది లబ్దిదారులకు రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వర్యులు చామకూర మల్లారెడ్డి మరియు మేయర్ జక్క వెంకట్ రెడ్డి చేతుల మీదుగా లభిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కూడా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. కరోనా విపత్తులో రాష్ట్రం ఆర్థికంగా నష్టపోయినా ప్రజల బాధలు గుర్తించిన సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని విడనాడటం లేదని అన్నారు. వివిధ పథకాల ద్వారా ప్రజలు ఎంతగానో లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి తహసీల్దార్ ఎస్తేరు అనిత, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ జ్యోతి, కార్పొరేటర్లు సుభాష్ నాయక్, బొడిగే స్వాతి, కోల్తూరు మహేష్, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, ఎన్. మధుసూదన్ రెడ్డి, ఎంపల్ల అనంత్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇర్ఫాన్, నాయకులు మాడుగుల చంద్రారెడ్డి, పప్పుల అంజి రెడ్డి, బి.ఈశ్వర్ రెడ్డి, యాసారం మహేష్, బొడిగే కృష్ణ గౌడ్, లేతాకుల రఘుపతి రెడ్డి, వీరమల్ల సత్యనారాయణ, పాశం బుచ్చి యాదవ్, బండారు రవీందర్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, అలువాల దేవేందర్ గౌడ్, చెరుకు పెంటయ్య గౌడ్, జావిద్ ఖాన్ , రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నంది హిల్స్ చౌరస్తాలో కోవిడ్ 19 ఉచిత టెస్టులు



**బాలపూర్, ప్రజాపాలన ప్రతినిధి :** ఉచిత కరోన టెస్టులకు విశేష స్పందన వచ్చిందని తెరాస డివిజన్ ఇంచార్జ్ రామిడి జ్యోతి నర్సిరెడ్డి పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9 వ డివిజన్ లో నందిహిల్స్ చౌరస్తాలో హ్యాండ్ ఆఫ్ హెూప్ స్వచ్ఛంద సంస్థ జయరామ్, తెరాస డివిజన్ ఇంచార్జి రామిడి జ్యోతి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఉచిత కరోన టెస్టు లను కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, ప్రజాప్రతినిధుల చే ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ జయరామ్ మాట్లా డుతూ.... కరోనా మహమ్మారి వైరస్ టెస్టులకు విశేష స్పందన లభిం చిందిని అన్నారు. ఇక్కడ మొత్తం 252 మందికి పరీక్షలు నిర్వహిం చగా అందులో 29 మందికి పాజీటి వ్ రాగ మిగత వారికి నెగెటివ్ రిపోర్ట్ వచ్చిందిని చెప్పారు., పాజీటివ్ వచ్చిన వారందరికి కరోన కిట్లు అందజేశారు.ఈకార్యక్రమం ఉదయం 8 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించబడిందిని, వీటితోపాటు బిపి, షుగర్ పరీక్షలు కుడా ఉ చితంగా నిర్వహించారుని అన్నారు. నంది హిల్స్ చౌరస్తాలో ఉచిత కరోనా టెస్టులు పరీక్షలు చేసినం దుకు వివిధ కాలనీవాసులు రామిడి జ్యోతి నర్సి రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మీర్ పేట మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, కార్పొరేటర్ అక్కిమాధవి ఈశ్వర్ గౌడ్, తొమ్మిదవ డివిజన్ తెరాస ఇంచార్జి రామిడి జ్యోతి నర్సిరెడ్డి, న్యూ నందిహిల్స్ ఫేజ్ 1కాలని అధ్యక్షులు మట్టా సత్యనారాయణ గౌడ్, చల్లా సురేందర్ రెడ్డి,బి ప్రవీణ్ రెడ్డి, హాము నాయక్, వెంకట రమణ చారి, సాయిలు, భాస్కర్ రెడ్డి, తన్నీరు రంగారావు, కిషన్ నాయక్, గోపాల్ యాదవ్, లక్ష్మణ్ గౌడ్, సిద్దు,హరికృష్ణ రెడ్డి, ఎం అరవింద్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, శ్రీశైలం,ప్రకాష్ చారి, మురళీ చారి,ఓ వెంకటేష్ పాల్గొన్నారు.

## రైతుల ధాన్యం కొనుగోలులో జరిగే దోపిడీని అరికట్టాలి

### కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి



**కోరుట్ల, మే 25 (ప్రజాపాలన ప్రతినిధి):**కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, క్రిష్ణ రావుల ఆదేశానుసారం కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి కోవిడ్ నిబంధనలను పాటిస్తూ రైతుల యొక్క ధాన్యం తూకం వేసేటపుడు, రైస్ మిల్లర్ల లో జరుగుతున్న దోపిడీ ని అరికట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి సిబ్బందికి వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కోరుట్ల నియోజక వర్గంలోని రైస్ మిల్లుల యాజమాన్యాలు దాన్యం కొనుగోలు విషయంలో రైతులను భారీ ఎత్తున మోసం చేస్తున్నారు.ప్రభుత్వం ప్యాక్స్ సొసైటీల ద్వారా నియోజకవర్గంలో దాన్యం కొనుగోలు చేస్తున్నారు ధాన్యం వేయడానికి ముందే వ్యాచర్ వచ్చాకనే తుకం వేస్తున్నారు. ఆ సమయంలో క్వింటాళ్లకు రెండున్నర కిలోల చొప్పున కోత విధిస్తున్నారు. ఆ తర్వాత రైస్ మిల్లర్లు ఐదు కిలోల చొప్పున కోత విధిస్తున్నారు.ఈ రకంగా ఒక రైతు ఒక క్వింటాలుకు ఏడున్నర కిలోల చొప్పున నష్టపోతున్నారు. ప్రభుత్వం స్వయంగా రైతుల నుండి కొనుగోలు చేసి ధాన్యం లో నుండి ప్రైవేట్ రైస్ మిల్లులు అక్రమంగా దోపిడీ చేస్తున్నారని కావున అధికారులు వెంటనే స్పందించి అక్రమాలు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యం.ఏ నయీమ్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కాంగ్రెస్ నాయకులు రసూల్, యువజన కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి, కిషోర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మీర్ పేట్ పోలీస్‌లు అశ్వదళాలతో పరిశీలన



**బాలపూర్, ప్రజా పాలన ప్రతినిధి :** ప్రజలందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని మీర్ పేట్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి కోరారు. మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాక్ డౌన్ లో భాగంగా సోమవారం నాడు మీర్ పేట్ పోలీస్ వారి ఆధ్వర్యంలో, మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పోలీసులు అశ్వ దళాలతో వివిధ కాలనీలో ప్రదర్శన చేయడం జరిగింది, పీస్ పరిధిలోని బాలాపూర్ రోడ్, బాలాపూర్ మార్కెట్, రైతు బజార్, మీర్ పేట్ రోడ్, మీర్ పేట్ బురజు, లలిత నగర్ రోడ్ లాంటి ప్రాంతాలలో, మీర్ పేట్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి , డిటేక్టివ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ ఐ వెంకటరెడ్డి, ఎస్ ఐ మారయ్య ,అశ్వదాలాలపై తిరుగుతూ లాక్డౌన్ పరిస్థితులను గమనించారు, ఈ సందర్బంగా మీర్ పేట్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..... రాచకొండ సీపీ ఆదేశాల మేరకు ప్రజలు వాళ్ళ ఇంట్లోనే ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, అలాగే లాక్ డౌన్ వెసులు బాటు సమయం లో కూడా భౌతిక దూరం పాటిస్తూ నిత్యావసరా వస్తువులు కొనుక్కోవాలని, ఉదయం 10 గంటల తరువాత అనవసరంగా ఎవరు బయటికి వొచ్చిన, వాహనాలపై ఇచ్చిన వాహనాలు సీజ్ చేయబడుతాయని అన్నారు. ప్రజలు అందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో మీర్ పేట్ పీస్ సబ్ ఇన్స్పెక్టర్ లు మారయ్య, ఉదయభాస్కర్, వెంకట్ రెడ్డి లు పోలీస్ సిబ్బంది, అశ్వద్ధామ సిబ్బంది పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమానికి నిత్యావసర సరుకులు పంపిణీ





**బాలపూర్, ప్రజాపాలన ప్రతినిధి :** అనాధ అభాగ్యులు ఆకలితో అలమటిస్తున్నారని తెలిసిరోహిత్, అశోక్, రఘు, హర్షిత్ లు స్పందించి తన వంతు సాయం. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉ న్నటువంటి నాదర్గుల్ గ్రామంలో మాతృదేవోభవ అనాధ ఆశ్రమం లో అభాగ్యులకు బంజారా మహిళ ఎన్ జి వో ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ లాక్డౌన్ కారణంగా దాతలు ఎవరు ముందుకు రాకపోవడంతో ఆకలితో అలమటిస్తున్నారని పత్రికలలో వచ్చిన కథనలను చూసి బంజారా మహిళ ఎన్.జి.వో ఫౌండర్&చైర్మన్ డా,,ఆనంద్ వారి మిత్రులు రోహిత్, అశోక్, రఘు,హర్షితలు స్పందించి తమవంతు సహయంగా బియ్యం,నూనే, పప్పులు, చింతపండు,కారం,పసుపు తదితర నిత్యావసర సరుకులను మాతృదేవోభవ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టుగిరికి అందజేశారు. నిర్వాహ కులు అభాగ్యులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని ఆశ్రమానికి నిత్యావసరసరుకులు అందజేసిన బంజారా , కృతజ్ఞతలు తెలిపారు.

## బ్లాక్ పంగస్‌తో మృతి చెందిన తహశీల్దార్ కుటుంబాన్ని ఆదుకోవాలి - ఎల్. రమణ



**జగిత్యాల, వే 25 (ప్రజాపాలన ప్రతినిధి):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల్ తహశీల్దార్ అనుమల్ల రాజేశ్వర్ (55) మృతికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రమణ సంతాపాన్ని తేలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర రెవెన్యూ మంత్రి తహసీల్దార్ అనుమల్ల రాజేశ్వర్ కరోనా ఫ్రాంట్ లైన్ వారియర్ గా పని చేస్తూ అదే కరోనా వ్యాధికి గురై కోలుకున్న తరువాత బ్లాక్ ఫంగస్ వలన సోమవారం రోజున మరణించడంతో చింతిస్తున్నాం అని అన్నారు. బాధిత కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని వ్యాధికి అయిన ఆసుపత్రి ఖర్చులు రియంబర్స్ మెంట్ త్వరగా మంజూరు చేయాలని బాధిత కుటుంబంలో ఒకరికి సమాన హెూదా కలిగిన ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎల్. రమణ కోరారు. రాజేశ్వర్ కుటుంబ సభ్యులకు ఫోన్ లో ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరులో కలెక్టర్ రవికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వినతి...



**జగిత్యాల, వే 25 (ప్రజాపాలన ప్రతినిధి) :** జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరులో జిల్లా కలెక్టర్ రవి కి వినతి పత్రం సమర్పించారు. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల రూరల్ మండల్ అంతర్గాం గ్రామ పంచాయతీకి ఉ మ్మడిగా ఉన్నప్పుడు 100 డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు అయిన సంగతి తెలిసిందే. ఇందులో నుండి 44 ఇండ్లను ప్రారంభించలేదు. ప్రస్తుతం వడ్డెరకాలనీ నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడడంతో అంతర్గాం గ్రామ పంచాయతీలో మిగిలిన 44 ఇండ్ల నుండి 24 ఇండ్లను ఒడ్డెరకాలని గ్రామ పంచాయతీకి కేటాయించి మిగిలిన 20 ఇండ్లను అంతర్గాం గ్రామ పంచాయతీ 60 – సి క్రింద కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. మరియు ఒడ్డెరకాలని గ్రామ పంచాయతీకి కేటాయించిన 30 డబుల్ బెడ్రూం ఇండ్లను రాయికల్ మండల్ జగన్నాథ్ పూర్ ఎస్టీ గ్రామ పంచాయతీకి కేటాయించగలరని కలెక్టర్ కు విన్నవించారు. అదేవిధంగా అంతర్గాం మరియు రాయికల్ డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం కాంట్రాక్టర్ సరిగా పని చేయనందున అతన్ని తొలగించి అర్హత కలిగిన కాంట్రాక్టర్ 60– సి పనుల క్రింద అప్పగించగలరని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు.

## కరోనా బాధితులకు అండగా ముగ్గురు 'వాసు'లు

### కరోనా బాధితులకు ప్రతిరోజు వేడి వేడి ఆహారాన్ని పంపిస్తున్న మల్లాది వాసు వాసు, తేళ్ల వాసు, కర్లపూడి వాసు



**మధిర, మే 25, ప్రజా పాలన ప్రతినిధి :** మధిర పట్టణంలో కరోనా సోకిన బాధితులకు మల్లాది వాసు, తేళ్ల వాసు, కర్లపూడి వాసు, రెండు పూట్ల ఆహారాన్ని పంపించి పట్టణ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. 20 రోజులుగా మల్లాది వాసు, వారం రోజులుగా కర్లపూడి వాసు, ఐదు రోజుల నుంచి తేళ్ల వాసు కరోనా బాధితులకు ఆహారాన్ని అందజేస్తున్నారు. కరోనా కష్టకాలంలో మధిర ప్రజలకు అండగా నిలిచిన ముగ్గురు వాసులకు పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

## గ్రామంలో ప్రతి ఇంటికి మాస్కులు అందజేత



**మధిర, ప్రజా పాలన ప్రతినిధి :** 25వ తేదీవమధిర మండలం దెందుకూరు గ్రామంలోఅయితం సత్యనారాయణ జ్ఞాపకార్ధం రూ. 2 లక్షల రూపాయల విలువైన 4000 వేల మాస్కులు అందించినకుమారులు అయితం వెంకటేశ్వరరావు, అయితం కృష్ణారావు గార్లుమధిర సిఐ మురళి గారి చేతుల మీదుగా పంపిణీ కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో మధిర మండలం, దెందుకూరు గ్రామంలో శ్రీ బాలగణేష్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవసరమైన మాస్కులు ఇటీవల మరణించిన అయితం సత్యనారాయణ జ్ఞాపకార్ధం వారి కుమారులు అయితం వెంకటేశ్వరరావు అయితం కృష్ణారావు హైదరాబాద్ లో ప్రత్యేకంగా తయారు చేయించిన రూ. 2 లక్షల రూపాయల విలువైన 4000 వేల మాస్కుల ను గ్రామంలోని ప్రతి ఇంటికి అందించారు.ముందుగా సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మధిర సిఐ మురళి చేతుల మీదుగా పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటా. విజయశాంతి గారు, సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ, షైక్.గాలిబ్, అల్లు అంకబాబు గారు,అయితం సుబ్బారావు గారు, రామారావు గారు,రామయ్య గారు, బంకా నాగేశ్వరరావు గారు, కుంచెం సతీష్ పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు మరువలేనివి


### డీసీసీ ప్రధాన కార్యదర్శి హన్మంతు



**పరిగి, మే 25 ప్రజాపాలన ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా, పరిగి పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం ఉదయం డీసీసీ ప్రధాన కార్యదర్శి హన్మంతు ముదిరాజ్ మరియు కాంగ్రెస్ పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, ఫ్లోర్ లీడర్ జరుపల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్ లు సందర్శించారు. ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కరోన కష్టకాలంలో ఆసుపత్రులే దేవాలయాలుగా,వైద్యులే దేవుళుగా,ఆక్సిజనే సంజీవణిగా భావిస్తున్న ఈసమయంలో ఆసుపత్రులలో బెడ్లు దొరకక అల్లాడుతున్న ఈ సమయంలో పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితులు మాత్రం దానికి భిన్నంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఆసుపత్రిలో గల సిబ్బంది తో అక్కడ ఉన్న పరిస్థితులను,జరుగుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని గదులలో నిరూపయోగ స్థితిలో పడకలు ఉండటం గమనార్థం అని అన్నారు. కోట్ల రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన ఆసుపత్రి నిరుపయోగంగా ఉండటం బాధాకరమని ఆయన అన్నారు. పరిగి హాస్పత్రి లో 27 మంది సిబ్బంది అవసరం ఉండగా కేవలం 7 మంది మాత్రమే ఉండటం ఏంటని ఆయన ప్రశ్నించారు. కరోన పరీక్షల నిమిత్తం వచ్చేవారికి అందరికీ టెస్టులు చేయాలని, వచ్చినవారికి కనీస వసతులు కల్పించాలని కోరారు.కరోన పరీక్ష అనంతరం పాజిటివ్ వచ్చిన వారు బస్సులలో,ఆటోలలో ఇంటికి వెళ్ళే సందర్భంలో తోటి ప్రయాణికులకు కూడా వ్యాధి సోకె అవకాశం ఉందని వారిని అంబులెన్సు ద్వారా వారి గృహాలకు చేర్చాలని అన్నారు.గ్రామాల్లో కరోన పాజిటివ్ వచ్చిన వ్యక్తుల పట్ల అధికారుల పరివేక్షణ లేకపోవడం వల్ల యథేచ్ఛగా తిరగటం మూలన వ్యాధి మరింత విజృంభించే అవకాశం ఉంటుంది కావున అధికారులు వారిపట్ల పరివేక్షణ అవసరం అని అన్నారు. అందరికి వ్యాక్సిన్ అందేలా ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు.ఇంతపెద్ద ఆసుపత్రిలో కనీసం స్వీపర్ కూడా లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఖాళీ అయిన ఆక్సిజన్ నింపి ఇచ్చి కొత్త ఆక్సిజన్ సిలిండర్లు అందజేశామని ప్రచారం చేసుకునే కొందరు నాయకులకు ఈ సమస్యలు కనిపించలేవా అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పరిగి ఆసుపత్రిలో ఐసోలెషన్ వార్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. సరైన సిబ్బందిని వెంటనే నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, ఎర్రగడ్డ పల్లి కృష్ణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జనుపుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలి

### ప్రయివేట్ ఆసుపత్రుల యజమానులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ (యం )డిమాండ్



**మంచిర్యాల టౌన్,మే25, ప్రజాపాలన :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరోనా పేషెంట్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతు, శవాలతో వ్యాపారం చేస్తూ,బాధితులను పీల్చి పిప్పి చేస్తు మాఫియాలాగా వ్యవరిస్తున్న ప్రయివేట్ ఆసుపత్రుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోని,ఆసుపత్రులను మూసివేసే ధైర్యం బి జె పి మోడీ, టి ఆర్ ఎస్ కేసిఆర్ ప్రభుత్వానికిగానీ, జిల్లాలో ఉన్న ప్రభుత్వ విప్, ప్రజా ప్రతినిధుల కు ఉన్నదా? ప్రైవేట్ ఆసుపత్రుల మాఫియాకు కీళ్ళు బొమ్మలయ్యరా? ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన మీకు సోయి లేదా?బాధితుల ఆర్తనాదాలు మీ చెవులకు వినబడం లేదా? అని సిపిఐ (ఎమ్ ) ప్రశ్నిస్తుందాని అన్నారు. మీ నిర్లక్ష్యం మూలంగా మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే వందలాది మంది చనిపోయి, వేలాదిమంది దిక్కు మొక్కు లేకుండ ఉన్నారు.జలగాల్లగా పీడిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులకు ఫీజులు కట్టడానికి ఉన్న అస్తులమ్ముకొని లక్షలాది రూపాయలు చెల్లించిన, తమవారిని కాపాడుకోలేక రోడ్డు పాలు అవుతున్న అనేక కుటుంబాలు శోక సంద్రంలో ఉన్నా కూడ మీకు కనికరం రావడం లేదా? అసెంబ్లీ సాక్షిగా 1000 కోట్లయిన ఖర్చు చేస్తానన్న మాటలు నీటి మూటలేనా? ప్రజలను కాపాడటంలో మాటలే తప్ప చేతలతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కల్పించలేక పోయారు. ప్రజల ప్రాణాలు కాపాడలేని మీకెందకు పదవులని ప్రశ్నిస్తుందాని సిపిఐ (ఎమ్) కార్యదర్శి మంచిర్యాల జిల్లా కమిటీ సంకే రవి తెలిపారు.

## మధిర ప్రభుత్వ ఆస్పత్రిలో సెంట్రల్ ఆక్సిజన్ ఏర్పాటుకు ఎన్నారైల సహకారం




**మధిర, ప్రజాపాలన ప్రతినిధి :** 25వ తేదీ మధిర మున్సిపాలిటీ పరిధిఎన్ఆర్ఐలు కోన అనిల్, వంశి ఆశాజ్యోతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆక్సిజన్ బాక్స్ లు వితరణడాక్టర్ అనిల్ కుమార్ కు అందజేసిన సత్యసాయి సేవా సమితి జిల్లా కోఆర్డినేటర్ కోన మోహన్ రావు మధిర ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో ఎన్ఆర్ఐలు అనిల్ కోనా, వంశీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశాజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సెంట్రల్ ఆక్సిజన్ ఏర్పాటు చేసినట్లు శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా కోఆర్డినేటర్ కోనా మోహన్ రావు తెలిపారు. ఒక్కొక్క ఆక్సిజన్ బాక్స్ లక్ష రూపాయలు విలువ చేస్తుందని మొత్తం 18 ఆక్సిజన్ బాక్సులను ఈరోజు ప్రభుత్వ సివిల్ ఆస్పత్రి వైద్యులు అనిల్ కుమార్ కి అందజేశారు. ఈ సందర్భంగా కోనా మోహన్ రావు మాట్లాడుతూ ప్రవాస భారతీయులు కోనా అనిల్, వంశీ సహకారంతోనే మధిర ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో ఆక్సిజన్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో ఆక్సిజన్ ఏర్పాటు చేసిన ఆశాజ్యోతి సంస్థకి, శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులకి డాక్టర్ అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలుపు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| సి.మోహన్ | క్యాతనపల్లి | 9849720940 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టివిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| జి.కోటేశ్వరరావు | మధిర రూరల్ | 7793953443 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## కూరగాయలు నిత్యావసర సరుకుల పంపిణీ



**వలిగొండ, ప్రజా పాలన ప్రతినిధి :** మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ బిజెపి గ్రామశాఖ ఆధ్వర్యంలో సేవా హీ సంఘటన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం లాక్ డౌన్ నడుస్తున్న నేపథ్యంలో కరోనా బాధితులకు పచ్చి మట్ల పాండు గౌడ్ సహకారంతో గ్రామంలో కూరగాయలు మరియు నిత్యవసర సరుకులు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి వట్టిపల్లి సంతోష్ గౌడ్, రేపాక పాండు,బంధారపు లింగస్వామి,కల్లెం శేఖర్, వట్టిపల్లి కృష్ణకాంత్,మాధ మదన్,రాగిరు భరత్, గంగదారి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 22 మందికి కరోనా పాజిటివ్ నిర్ధారణ

**వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి :** మండల పరిధిలోని వలిగొండ ప్రాథమిక కేంద్రంలో 18 మందికి టెస్ట్ చేయగా 8 మందికి,వర్కట్ పల్లి ప్రాథమిక కేంద్రంలో 31 మందికి టెస్ట్ చేయగా 9 మందికి,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 15 మందికి టెస్ట్ చేయగా 5 గురికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హోమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,కిరణ్ కుమార్,స్వామి లు తెలిపారు.

## పేద ప్రజలకు ఉచితంగా నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం

### మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు



**మేడిపల్లి, మే25 (ప్రజాపాలన ప్రతినిధి) :** కరోనా వైరస్ వ్యాప్తి రెండవ దశలో విజృంభిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విధించిన లాక్ డాన్ సందర్భంగా పేద ప్రజలు, రోజువారీ కూలీలు, ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న తరుణంలో రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు మానవత్వంతో ఇంటింటా ఉచితంగా నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పూనమ్ భవన్ ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్లసమావేశంలో మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్లో ఆర్థికంగా వెనుకబడిన పేద ప్రజలకు, దినసరి కూలీలు, ఆటోడ్రైవర్లకు, కరోనా సోకి హోమ్ ఐసోలేషన్ ట్రీట్మెంట్ తీసుకుంటున్న వారికి ఉచితంగా నిత్యావసర సరుకుల కిట్టును పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే కరోనా సోకి హోమ్ ఐసోలేషన్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న వారికి ఉచితంగా హోమ్ డెలివరీ చేస్తామని అర్హులైన వారు ఈ క్రింది నెంబర్లకు 9618249249,8919564586, 63040 11354 ఫోన్ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదలకు వరం.. ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ వో సి అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు, ప్రజాపాలన ప్రతినిధి :** నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామానికి చెందిన శిరీష అనే వివాహిత గత కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతోంది.. మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా రెండు లక్షల రూపాయల విలువైన ఎల్ వో సి మంజూరు అయ్యింది. ఈ మేరకు మంగళవారం శిరీష కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జీఎంఆర్ ఎల్వోసీ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకటరెడ్డి, కాశి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ




**వలిగొండ, ప్రజా పాలన ప్రతినిధి :** మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో చిరాగ్ ఫౌండేషన్ యూఎస్ఏ వారి సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మానసిక వికలాంగులు సంస్థ వారికి 11 వేల రూపాయల విలువ గల నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు మల్లగారి శీనివాస్,వలిగొండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, మానసిక వికలాంగుల సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగిరి ఆలయంలో స్వాతి కళ్యాణం



**వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి :** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం గుట్ట పైన మంగళవారం రోజున నృసింహ జయంతి సందర్భముగా లోక కల్యాణం మరియు కరోనా వ్యాధి నివారణ తొందరగా జరిగి ప్రజలంతా ఆయురారోగ్యాలు,సుఖ శాంతులతో ఉండాలని కోరుతూ,శ్రీ స్వామి వారికి సుగంధ ద్రవ్యములతో ప్రత్యేక అభిషేకం,స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామి వారి కళ్యాణం అర్చకులచే అంతరంగికముగా నిర్వహించబడినది. స్వామి వారి సేవలో, చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి కె రవికుమార్,ధర్మకర్తలు, అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

**బిసి నోట్‌బుక్**

# రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు వర్తమాన కర్తవ్యాలు



**రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు వర్తమాన కర్తవ్యాలు**

15.1. దేశాభివృద్ధికి భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు, వర్తమాన కర్తవ్యాలు ముఖ్యం. సమస్త వర్ణ, వర్గ, కుల, లింగ, జాతి, మత, ప్రాంత విచక్షణలను, అసమానతలను తొలగిస్తూ, స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం, ఆత్మగౌరవం, సంపదసృష్టి, సమాన పంపిణీ, సమాన అవకాశాలు అందే ఏర్పాటు శాంతియుతంగా సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగడం భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు, వర్తమాన కర్తవ్యాలు. భారత రాజ్యాంగంలోని 5వ ఆర్టికల్ నుండి 19వ ఆర్టికల్ వరకు 29, 37, 46, 368, 340 ఆర్టికల్స్ ఈ లక్ష్యాలను స్పష్టం చేస్తాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీల విషయానికి వస్తే 15, 16 ఆర్టికల్స్ చాలా ముఖ్యమైనవి. ఈ ఆర్టికల్స్ అనుసరించి ఏమేరకు అభివృద్ధి, సంక్షేమ ఉద్యోగ అవకాశాలు అందుకుంటారు ఆ మేరకే నిజంగా స్వాతంత్ర్య ఫలాలు అందినట్టు.

**సంఘ సంస్కరణలు, అభివృద్ధి సంక్షేమ పథకాలు:**

15.2. ప్రభుత్వాలు చేస్తే అభివృద్ధి సంక్షేమ పథకాలు అంటాము. సమాజంలో భాగంగా ముందుకు వస్తే వాటిని సంఘసంస్కరణలు, సామాజికి సేవ అంటాము. సంఘాన్ని సంస్కరించే వారిని సంఘ సంస్కర్తలు అంటాము. సంఘ సంస్కర్తలు ప్రజా ఉద్యమాలు ముందుకు తెచ్చినవి ప్రభుత్వ పథకాల్లో, రాజ్యాంగ సంస్కరణల్లో, రాజ్యాంగ సవరణల్లో భాగమవుతుంటాయి. అలా అనేక భూ సంస్కరణలు, ఇతర సంస్కరణలు, భారత రాజ్యాంగం తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చబడ్డాయి. ఉదా. పెరియార్ రామస్వామి ద్రవిడ కజగం ఉద్యమంతో 1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు రిజర్వేషన్ల కోసం రాజ్యాంగంలో ఆర్టికల్ 15, 16లో 15(4), 16(4) క్లాజులు చేర్చబడ్డాయి. ప్రజాస్వామిక హక్కులు, ప్రాథమిక హక్కులు ఈ క్లాజులలో, ప్రభుత్వం ఏవైనా అమలు చేయడానికి అవరోధాలు కావు అని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. ఇలా ప్రభుత్వాలు సంఘ సంస్కరణలను, ప్రజా ఉద్యమాలను గౌరవించి, అవసరమైనప్పుడు రాజ్యాంగ సవరణలు చేసి, విస్తృతంగా ప్రచారం చేసి, అన్ని వర్గాలను ఒక సమన్వయంలో అభివృద్ధి పరిచినప్పుడు, అది అభివృద్ధి సంక్షేమం అవుతుంది.

**సంపద, టెక్నాలజీ పెరిగినంత మాత్రాన ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినట్టు కాదు:**

15.3. సంపద, సైన్స్ టెక్నాలజీ, రైల్వేలు, రోడ్లు, విమానాశ్రయాలు, ప్రాజెక్టులు, భారీ పరిశ్రమలు పెరిగినంత మాత్రాన ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినట్టు కాదు. అందరికీ ఉపాధి కల్పన, అందరి విద్య, నైపుణ్యాలు, శక్తి సామర్థ్యాలు, శరీర దారుఢ్యం, జీవన ప్రమాణాలు, సంస్కృతి, చైతన్యం పెరిగినప్పుడే అది సమాజం ఒక మొత్తంగా ఎదిగినట్టు. అంతేగాని కొందరివద్ద సంపద కేంద్రీకరించడం వల్ల, భారీ పరిశ్రమలు, రోడ్లు, రైళ్లు విమానాశ్రయాలు అభివృద్ధి చెందినంత మాత్రాన, లోహాలు, ఖనిజాలు వెలికి తీసినంత మాత్రాన ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినట్టు కాదు.

**ప్రజల జీవన ప్రమాణాలు, శరీర దారుఢ్యం, ఎత్తు పెరగడం:**

15.4. కానీ ప్రజల జీవన ప్రమాణాలు, శక్తి సామర్థ్యాలు, శరీర దారుఢ్యం, ఎత్తు, వయస్సు ప్రమాణం, జీవన స్థితిగతులు, నైపుణ్యాలు పెరగడం మొత్తం సమాజ సంపద పెరగడానికి అది సమాన పంపిణీ జరుగుతున్నదనడానికి నిదర్శనం. మహారాష్ట్ర సంపద జాతీయ సగటు ఆదాయం కన్నా చాలా ఎక్కువ. కేరళలో జాతీయ సగటు ఆదాయం మహారాష్ట్ర కన్నా తక్కువ. అయితే ప్రజల జీవన ప్రమాణాల్లో కేరళ ముందున్నది. ముంబయి, పూణె వంటి నగరాలను మినహాయించి చూస్తే మహారాష్ట్ర జీవన ప్రమాణాలు సగటు జీవన ప్రమాణాలు కేరళ కన్నా తక్కువ.

15.5. అందువల్ల సంపద పెంచడం, జీవన ప్రమాణాలు పెరగడం, సంపదను, శక్తి సామర్థ్యాలను, నైపుణ్యాలను అభివృద్ధి పరచడం, సంపదను, అవకాశాలను అందరికీ అందించడం అనేది ప్రభుత్వాల కర్తవ్యం. ప్రజల జీవనప్రమాణాలను పెంచడం, సైన్స్ నూతన ఆవిష్కరణలు, శాంతియుత సామాజిక పరివర్తన ప్రజాస్వామ్య వ్యవస్థల్లో వర్తమాన కర్తవ్యాలు. ఈ లక్ష్యం వదిలి, సంఘర్షణ, వైరుధ్యం ఆధిపత్యవర్గాల మధ్య పోరాటం ప్రధానం చేయదలుచుకున్నవారు అర్థశాస్త్రాన్ని, సంపద సృష్టిని, సంపద పంపిణీని, వైజ్ఞానిక సాంకేతిక అభివృద్ధిని అప్రధానంచేసి, చరిత్రను ముందుకు తోయవచ్చు. అవకాశాల్ని, అభివృద్ధిని, ఉద్యోగాల్ని, విద్యను, వనరులను అందరు కలిసి పంచుకోవడం, అందరికి సమానంగా పంచినప్పుడే, పంచుకున్నప్పుడే గణతెగల, జనపదాల కాలం నుండి, కుటుంబ వ్యవస్థ నుండి స్థిరపడుతూ వచ్చిన సామాజిక సంస్కృతి, సంస్కారం, చైతన్యం గణతంత్ర ప్రజాస్వామ్యంలో వెల్లివిరుస్తుంది.

**ప్రధాన సమస్య, దాని పరిష్కారం:**

15.6. సైన్స్ టెక్నాలజీ, అభివృద్ధి, సంపద, అధికారం, సామాజిక గౌరవం అందినవారికి, అందాల్సిన వారికి, అందుకోలేకపోతున్న వారికి, అందుకోవాలనే విషయం కూడా తెలియనివారికి, అందుకోవడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని, గుర్తించనివారికి మధ్య నిరంతరం అంతరం ఉంటుంది. ఏ దేశంలోనైనా, ఏ కాలంలోనైనా, ఏ జాతిలో నైనా, ఇవి సమాజ అభివృద్ధిలో పరిష్కరించుకోవాల్సిన ప్రధాన సమస్య. ఈ సమస్య శాంతియుతంగా పరిష్కరించుకుంటూ ముందుకు సాగినప్పుడు సమాజం అభివృద్ధి చెందుతుంది. శాంతియుత సహజీవనం, సమానత్వం వెల్లివిరుస్తుంది. సమస్థ అసమానతలకు ఈ అంతరం మూలం. దీన్నే కొందరు పరిష్కరించాల్సిన ప్రధాన వైరుధ్యం అని అంటారు. మన దేశంలో 56 శాతంగా గల బీసీలు, 16 శాతంగా గల ఎస్సీలు, 8 శాతంగా గల ఎస్టీలు, వారి అభివృద్ధి, నైపుణ్యాలు, విద్య, ఉద్యోగ, పెట్టుబడి సామర్థ్యం, వ్యాపార, పారిశ్రామిక, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సామర్థ్యం, పెట్టుబడి సామర్థ్యం పెరగడమే ప్రధానంగా పరిష్కరించాల్సిన సమస్య. ఈ సమస్య పరిష్కరించినప్పుడు మన దేశ సంపద, నైపుణ్యాలు, జీవన ప్రమాణాలు మూడు, నాలుగు రెట్లు పెరుగుతాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచలేకపోవడంవల్ల ఈ దేశం ఎంతో నష్టపోయింది. ఎంతో వెనుకబడిపోయింది. రెండున్నర వేల యేళ్ళుగా ప్రపంచానికి స్ఫూర్తినిచ్చి, మార్గదర్శనం చేసిన మన దేశం గత రెండు వందల సంవత్సరాల ఆధునిక అభివృద్ధి, పారిశ్రామిక విప్లవం, వలసపాలన కారణంగా వెనుకబడి పోవడానికి బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఆధునిక విద్య, ఉద్యోగ పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి పరచకపోవడమే కారణం. వలస పాలనలో పరిపాలనకు అవసరమైన ఉద్యోగాల సృష్టి, నైపుణ్యాలకు పరిమితం కావడంవల్ల కొన్ని సామాజిక వర్గాలే ఎదుగుతూ వచ్చాయి. అభివృద్ధి, సైన్స్ టెక్నాలజీ నిరంతరంగా ముందుకు సాగుతున్నది. దాన్ని ఎప్పటికప్పుడు ప్రజల పరం చేయడం అవసరం. అలా చేయని అభివృద్ధి సంపద సృష్టి, ఉద్యోగాల కల్పన, పరిశ్రమలు కొందరిని, కొన్ని వర్గాలను సంపన్నులను చేసి, అధిక సంఖ్యాకులకు అందకుండా చేయవచ్చు. అందువల్ల కేంద్రీకృత సంపద సృష్టి గానీ, అభివృద్ధి గానీ, ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతుందని గ్యారంటీ ఏమీ లేదు. దీనిని పరిష్కరించాలి. అందుకు రిజర్వేషన్లు కావచ్చు, విద్య కావచ్చు, పెట్టుబడి సామర్థ్యం కావచ్చు. ఉపాధి కల్పన కావచ్చు, పరిశ్రమల అభివృద్ధి కావచ్చు, సైన్స్ టెక్నాలజీ వినియోగంలోకి తేవడం కావచ్చు. ఇవన్నీ ప్రతి కుటుంబాన్ని, ప్రతి కులాన్ని, ప్రతి వయస్సులో ఎదిగించడానికి ఉపయోగపడేవిధంగా తీర్చిదిద్దడం అవసరం.

**సమస్థ వివక్షతల, అసమానతల పరిష్కారం:**


15.7. ఈ అంతరాలను సమాజంలో కొనసాగుతున్న ప్రధాన సమస్యను, వైరుధ్యాలను తగ్గించి, సమస్త, వర్ణ, వర్గ, కుల, లింగ, జాతి, భాష వివక్షతలు, అసమానతలు తొలగి స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం, ఆత్మగౌరవంతో, సహృదయ మానవ సంబంధాల్లో జీవన ప్రమాణాలు, అవకాశాలు అందిపుచ్చుకొని ముందుకు సాగడం రాజ్యాంగం అంతిమ లక్ష్యం. ఇది నిరంతర పయనం. ఎప్పటికప్పుడు నిత్యం ఈ కృషి కొనసాగుతూ ఉండాలి. బేరీజు వేస్తూ ఉండాలి. రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు మార్గదర్శకంగా రాజ్యాంగ వ్యవస్థలు, ప్రభుత్వ సంస్థలు నిరంతర జాగరూకతతో కుటుంబం ప్రాతిపదికగా, కుటుంబం, గ్రామం, కులం, వయస్సు, జెండర్ ప్రాతిపదికగా ఏమేం అందుతున్నాయో, అందించాల్సి ఉందో, తులనాత్మక పరిశీలన చేస్తూ పరిష్కారాలు, సిఫారసులు అమల్లోకి తేవడం అవసరం.

## ప్రజలందరికీ అభయమిచ్చిన నియోజకవర్గం కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్

**బాలపూర్, ప్రజాపాలన ప్రతినిధి :** కరోనా మహమ్మారి తీవ్రత అధికంగా ఉన్న సమయంలో సదా సేవలో ప్రజలందరికీ నేనున్నానని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, శ్రీ రామాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ, 26వ డివిజన్లలో మా కాలనీలోని ప్రజలు కరోనా మహమ్మారి వైరస్‌కి అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ల ప్రాణాలను గాలికొది లేసిన తరుణంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలతో వీధి వీధి వివిధ కాలాల్లో సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని సోమవారం నాడు పిచికారి (స్ప్రే) చేశారు. అనంతరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..... ఆ డివిజన్లలోని కాలనీ ప్రజలందరూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి హర్షం వ్యక్తం చేశారుని చెప్పారు. ఈ కాలనీ లో ఎలాంటి సమస్యనైనా మా దృష్టికి తీసుకొచ్చినట్లు అయితే ఎల్లవేళలా మీ సదా సేవలో ఉంటానని అన్నారు. సొంత ఖర్చులతో ఒక ఫోర్ వీలర్ వెహికల్ తో ఉదయం నుంచి దాదాపు ఆరు గంటల సేపు వివిధ కాలాల్లో సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని స్ప్రే చేస్తుంటే కాలనీ పెద్దలు, ప్రతి ఒక్కరూ స్పందించి కృతజ్ఞతలు తెలియజేశారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్, శ్రీ రామాంజనేయ స్వామి ఆలయం చైర్మన్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్మాస్గూడ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



### లాక్ డౌన్ ప్రభావంలో శివాజీ చౌక్ చెక్‌పోస్ట్ సందర్శించిన సి పి మహేష్ భగవత్



**బాలపూర్, ప్రజాపాలన ప్రతినిధి :** రాచకొండ సి పి మహేష్ భగవత్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శివాజీ చౌక్ చెక్ పోస్ట్ ను సందర్శించారు. బాలపూర్ మండలం బాలపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి శివాజీ చౌక్ దగ్గర చెక్ పోస్టు ను రాచకొండ సి పి మహేష్ భగవత్ సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా తీవ్రతను అరికట్టటానికి ప్రభుత్వ నిబంధనలు ప్రకారంగా లాక్ డౌన్ పటిష్టం చేయడం జరిగిందని అన్నారు. అనవసరంగా రోడ్లపైకి వచ్చిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. వెహికల్స్ సీజ్ చేసి లాక్డౌన్ పూర్తి అయిన తర్వాత మీ వెహికిల్ ను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఇన్స్పెక్టర్ భాస్కర్, ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### శానిటైజర్,మాస్క్‌లను పంపిణీ చేసిన నరసింహ గౌడ్



**పరిగి, మే 25 ప్రజాపాలన ప్రతినిధి :** కోవిడ్ పేషంట్ లకు తన వంతుగా పండ్లు మరియు సానిటైజర్, మాస్క్ లను పంపిణీ చేసారు. పరిగి నియోజక వర్గం దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామనికి చెందిన మాజీ ఎంపీటీసీ సత్తయ్య గౌడ్ తనయుడు లక్ష్మీనరసింహ మానవత్వం చాటారు. తను హైదరాబాద్‌లో కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూ తన గ్రామంలో కోవిడ్ బాధితుల వివరాలు సేకరించి తనవంతుగా పండ్లు సానీటైజర్ మస్కుల ను గ్రామ వైద్య సిబ్బంది అయినఎన్ ఎమ్ మరియు ఆశవర్కర్ లతో పంపిణీ చేయించారు. తను ఫోన్ ద్వారా పేషంట్ లతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండటమే కరోన కి నిజమైన వైద్యం అని అన్నారు. జాగ్రత్తగా ఉంటూ మందులు క్రమంగా వాడమని ధైర్యం ఇచ్చారు. గ్రామం గురించి ఆలోచించి ధైర్యం చెప్పిన తనకి హర్షవ్యక్తం చేశారు.

## స్వర్గీయ చేకూరి కాశయ్య ప్రతి ఒక్కరికి మార్గదర్శకుడు! స్ఫూర్తి దాయకుడు !!

**భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల శివకుమార్**



కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 25, ప్రజాపాలన ప్రతినిధి:తాను జీవించి ఉన్నంతకాలం ఉన్నతమైన విలువలకు కట్టుబడి సామాజిక హితము పరోపకారమే ధ్యేయంగా నిస్వార్థ పరుడిగా నిగర్వి గా రాజనీతిజ్ఞుడిగా అపరిమిత మేధావిగా నిరాడంబరుడు గా నిజాయి తీపరుడు గా ఉత్తమ అధ్యాపకుడిగా కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే గా ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ గా గురు దక్షిణ ఫౌండేషన్ చైర్మన్ గా బహుముఖ ప్రజ్ఞాశాలి గా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశిష్టమైన సేవలం దించి ఉమ్మడి ఖమ్మం జిల్లా అభి వృద్ధికి ఎంతో కృషి చేసిన మహానుభా వుడు స్వర్గీయ చేకూరి కాశయ్య అకాల మరణం ఈ సమాజానికి తీరని లోటు అని వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ మార్గదర్శకంగా స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్ ఉద్ఘాటించారు.

25 05 2021 నాడు గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందిన స్వర్గీయ చేకూరి కాశయ్య ఆకస్మిక మృతికి మద్దెల తీవ్ర దిగ్భ్రాంతిని పొంది వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తూ స్వర్గీయ చేకూరి కాశయ్య గారు తనకు అత్యంత సన్నిహితుడిగా ఉండేవారని మద్దెల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

తన మేనమామ అయిన స్వర్గీయ జూపాక రాజేశ్వర రావు ఢిల్లీ ఐఈ ఎస్ గారికి అత్యంత సన్నిహితులైన స్వర్గీయ కాశయ్య గారి వద్దకు తరచూ తనను తన మేనమామ తీసుకువెళ్లే వాడని ఆ విధంగా ఏర్పడిన అనుబంధం నన్ను ఒక అధ్యాపకుడిగా కళాకారుడిగా స్వర్గీయ కాశయ్య ఎల్లప్పుడూ ప్రశంసించే వారు అని మద్దెల జ్ఞాపకం చేశారు. స్వతహాగా కవి సాహితీవేత్త మంచి వక్త అయిన స్వర్గీయ చేకూరి కాశయ్య తరచుగా తాము సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలలో అతిధులుగా పాల్గొనడం వలన ఆ ం ం గా ల క ం సంబంధించిన అంశాలను సామాజిక సేవా కార్యక్రమాలను చర్చించుకునే వారమని మద్దెల గుర్తు చేశారు.

కొత్తగూడెంలో చిరకాలం నివాసముండి కొత్తగూడెం తో ఎంతో అనుబంధాన్ని పెంచుకున్న టువంటి స్వర్గీయ చేకూరి కాశయ్య ఇక్కడ ఎందరికో రాజకీయ భిక్షను ప్రసాదించారని మద్దెల కొనియాడారు.

గురు దక్షిణ ఫౌండేషన్ స్థాపించి ఉపాధ్యాయులను ఆదుకుంటూ ఆదరిస్తూ ఎన్నో సామాజిక సేవలు అందించిన స్వర్గీయ చేకూరి కాశయ్య ధన్య జీవి అని చరితార్థులు అని మద్దెల అభినందించారు

తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపిన వారిలో మద్దెల తోపాటు జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ గొల్లపల్లి దయానంద్ రావు హైదరాబాద్ నుండి టెలిఫోన్ ఏజీఎం శ్రీ రామచంద్ర రావులి లికూరపాటి రామసే శం రాజు రామలక్ష్మణులు తో బాటు సంఘ నాయకులు మంద హనుమంతు కూసపాటిలి లిశ్రీనివాస్ సబ్బవరపు మధుసూదన్ చిన్ని చంద్రగిరి గోపీచంద్ అర్ కోలపూడి ధర్మరాజు ప్రముఖ న్యాయవాదిలి లిఅభ్యుదయవాది అబ్దుల్ రజాక్ సింగరేణి ఏరియా లైజెన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్ కోదాడ శ్రీనివాస్ అంతోటి పాల్ పొన్నెకంటి సంజీవ రాజుఉప సర్పంచ్ దుర్గేష్ అల్లి శంకర్ మాల పాక కృష్ణ స్వామి టి ధనరాజ్ మరియు బొమ్మిడి మల్లికార్జున్ నవతన్ గడి పల్లి శ్రీనివాస్ పి సురేందర్ చిప్పలి లిరాంప్రసాద్ నాగేంద్ర బూసి లావుడియా సత్యనారాయణ మూడు బాలు కానిస్టేబుల్‌లి లిశ్రీనివాస్ అంతోటి రాజు స్టీవెన్‌లి లిజోసఫ్ తోత పా ష తదితరులు సంతాపం తెలిపారు.

# సినిమాస్పాట్

# చరణ్ పాత్ర చనిపోతే ఫ్యాన్స్ ఊరుకుంటారా?



మెగాస్టార్ చిరంజీవి.. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఇరువురిని ఒకే ఫ్రేమ్ లో వీక్షించే అవకాశం కలిగితే మెగాభిమానుల ఆనందానికి అవధులే ఉండవు. ఇంతకుముందు కేవలం అతిథి పాత్రల్ని మాత్రమే వీక్షించారు. కానీ ఈసారి పూర్తి నిడివి సినిమాలో ఆ ఇద్దరూ కనిపించబోతున్నారు. భారీ మల్టీస్టారర్ ఆచార్యతో తండ్రి కొడుకుల్ని పూర్తి నిడివి ఉన్న సినిమాలో చూడాలన్న మెగాభిమానుల ఆకాంక్ష నెరవేర నుంది. చరణ్ పాత్ర ఆచార్యలో 40 నిమిషాల నిడివితో ఉంటుంది. ఫస్టాఫ్ లో తక్కువగా కనిపించినా కానీ సెకండాఫ్ అంతా చరణ్ పైనే నడుస్తుంది. అసలు ఇది చరణ్ పాత్రపై నడిచే కథ. కానీ చిరు దానికి కొనసాగింపు పార్ట్ ని పూర్తి చేస్తారు! అంటూ కొరటాల హింట్ ఇచ్చేయడంతో ఆచార్య కథ గురించి రకరకాల ఊహాగానాలు సాగుతున్నాయి. అయితే మరో షాకింగ్ ఎలిమెంట్ తాజాగా మెగాభిమానుల్లో చర్చకు వచ్చింది. ఇందులో చరణ్ పాత్ర విలన్లతో జరిగే పోరాటంలో చనిపోతుంది. ఆ తర్వాత ఆ బాధ్యతను తీసుకుని చిరు కథను ముగిస్తారని చివరికి ఆయన ఎలా విలన్ల భరతం పట్టారు? అన్నది తెరపై చూడాలని కథ గురించి లీకులిచ్చేస్తున్నారు. ఇక ఈ చిత్రంలో చిరు-చరణ్ తండ్రి కొడుకులుగా కనిపించరు. కేవలం కథను డ్రైవ్ చేసేవారిగా లీడ్ పాత్రల్లో కనిపిస్తారు. మరో 10రోజుల చిత్రీకరణ పూర్తయితే సినిమా చిత్రీకరణ పూర్తయినట్టేనని కొరటాల తెలిపారు. ఆగస్టులో మూవీ రిలీజయ్యేందుకు ఆస్కారం ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# క్యూట్ సీతూ పాప ఎంతగా ఎదిగిందో



సోరకాయతో సీతూ పాత ఫొటోకు ఫోజ్ ఇచ్చింది. పొడవు జుట్టు వైట్ టీ షర్ట్ తో సీతూ పాప అప్పుడే ఇంత అయ్యిందా.. ఇంతలో ఎంత ఎదిగింది అంటూ నెటిజన్స్ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

సూపర్ స్టార్ మహేష్ బాబు కూతురు సితార సోషల్ మీడియాలో చిన్నప్పటి నుండే ఒక సెలబ్రెటీగా కంటిన్యూ అవుతూ వస్తోంది. తండ్రితో సీతూ పాప ఉన్న ఫొటోలు అన్ని కూడా అప్పటి నుండి ఇప్పటి వరకు ఎప్పటికప్పుడు వైరల్ అయ్యాయి. ఇక ఇప్పుడు సితార తనకంటూ సొంత ఇన్ స్టా హ్యాండిల్ ను క్రియేట్ చేసి తన లైఫ్ స్టైల్ కు సంబంధించిన ఫొటోలను షేర్ చేస్తూ వస్తోంది. రెగ్యులర్ గా సితారను చూస్తూ ఉన్నా కూడా చూసిన ప్రతి ఫొటోలో కొత్తగా సీతూ పాప కనిపిస్తుంది అంటూ ప్రతి పోస్ట్ కు అభిమానులు కామెంట్స్ చేస్తూనే ఉంటారు. తాజాగా సితార ఈ ఫొటోను షేర్ చేసింది. తన ఇంటి గార్డెన్ లోనిది అంటూ చిన్న ప్రతి ఫొటో కూడా నెట్టింట వైరల్ అవుతూనే ఉంటున్న సితార ఎంత క్యూట్ గా ఉందో అంటూ నెటిజన్స్ ప్రతి పోస్ట్ కు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫొటోలో కూడా సితార మరింత కొత్తగా కనిపిస్తుంది అంటున్నారు. ఇంతలో అంతగా ఎదిగిన సీతూ పాప సినిమాల్లో అడుగు పెట్టబోతుందా లేదా మరేదైనా ప్రొఫెషన్ ను ఎంపిక చేసుకుంటుందో అని ఇప్పటి నుండే చర్చ మొదలయ్యింది. మహేష్ బాబు కు ఎంతో ఇష్టమైన వారిలో సితార కూడా ఉంటుంది. ఎంత ఒత్తిడిలో ఉన్నా కూడా సితార తో కొద్ది సమయం గడిపేస్తే మొత్తం ఒత్తిడి దూరం అవుతుం దని ఆమధ్య ఒక ఇంటర్వ్యూలో మహేష్ చెప్పాడు. ఆమె అల్లరి అంతగా మహేష్ బాబుకు నచ్చుతుందట.

# నందమూరి బ్రదర్స్ భార్యామణుల అనుబంధం



యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా నటించే సినిమాలన్నిటికీ కళ్యాణ్ రామ్ ఒక నిర్మాతగా కొనసాగుతున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ ఇతర బ్యానర్లతో కలిసి తారక్ తో సినిమాల్ని నిర్మించడం రివాజుగా మారింది. ఇది సోదరుల మధ్య ఘాడమైన అనుబంధాన్ని గుర్తు చేస్తోంది. అన్న కళ్యాణ్ రామ్ అంటే తమ్ముడు ఎన్టీఆర్ కి ప్రాణం. సోదరుడు ఎన్టీఆర్ అంటే కళ్యాణ్ రామ్ ఎంతో ఎమోషనల్ గా ఉంటారు. ఇకపోతే ఎన్టీఆర్ - కళ్యాణ్ రామ్ కుటుంబాల నడుమ చక్కని అనుబంధానికి సింబాలిక్ గా తాజాగా వారి సతీమణుల ఫోటో అంతర్జాలంలో హాట్ టాపిక్ అవుతోంది. ఎన్టీఆర్ సతీమణి లక్ష్మి ప్రణతి.. కళ్యాణ్ రామ్ సతీమణి స్వాతి ఇరువురు ఓ ఫోటోలో కనిపిస్తున్నారు. తోటి కోడళ్లు ప్రణతి తారక్- స్వాతి కళ్యాణ్ రామ్ అనుబంధంపై అభిమానులు అబ్బురపడిపోతున్నారు. ఆ ఇద్దరూ అక్కా చెల్లెళ్లలానే ఉన్నారని నందమూరి అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. తారక్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో నటి స్తున్న సంగతి తెలిసిందే. కొరటాల స్నేహితుడు సుధాకర్ మిక్కిలినేని (యువసుధ బ్యానర్) తో కలిసి కళ్యాణ్ రామ్ ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్ లో నిర్మిస్తున్నారు. ఆ తర్వాత కూడా తారక్ - త్రివిక్రమ్ కాంబి నేషన్ సినిమాని హారిక సంస్థ భాగస్వామ్యంలో కళ్యాణ్ రామ్ స్వయంగా నిర్మిస్తారు.


# శ్రీదేవి.. కాజల్.. తమన్నా.. రకుల్.. లావణ్యలు చాలా స్పెషల్ గురూ



సినిమా ఇండస్ట్రీలో హీరోల లైఫ్ స్పాన్ తో పోల్చితే హీరోల లైఫ్ స్పాన్ తక్కువ ఉంటుంది. కొందరు హీరోయిన్స్ స్టార్ డంను దక్కించుకున్నా నాలుగు అయిదు సంవత్సరాల్లోనే కనుమరుగవుతూ ఉంటారు. కొందరు మాత్రం పుష్కర కాలం అయినా కొనసాగుతూ ఉంటారు. కాని హీరోల మాదిరిగా రెండు మూడు దశాబ్దాల సినీ కెరీర్ ను హీరోయిన్ లు కంటిన్యూ చేయలేరు. కొందరు హీరోయిన్స్ మాత్రమే ఇండస్ట్రీలో రెండు తరాల హీరోలతో నటించిన అరుదైన రికార్డును దక్కించుకున్నారు. అందులో కూడా అతి కొద్ది మంది హీరోయిన్స్ మాత్రమే తండ్రి కొడుకులకు జోడీగా హీరోయిన్ గా నటించారు. పైన పేర్కొన్న పేర్లు ఆ స్పెషల్ హీరోయిన్స్ వే. అప్పటి వరకు ఏ హీరోయిన్ దక్కించుకోని రికార్డును శ్రీదేవి దక్కించుకుంది. ఏయన్నార్ తో చాలా సినిమాల్లో నటించిన శ్రీదేవి ఆయన తనయుడు నాగార్జునతో కూడా నటించింది. ఒకే హీరోయిన్ తండ్రితో కొడుకుతో నటించింది అంటూ అప్పుడు జనాలు ముక్కున వేలేసుకున్నారు. శ్రీదేవి తర్వాత చాలా కాలం వరకు ఆ ఘనత దక్కించుకోలేక పోయారు. చాలా కాలం తర్వాత కాజల్.. తమన్నా.. రకుల్.. లావణ్య త్రిపాఠిలు తండ్రి కొడుకులతో హీరోయిన్ గా నటించిన ఘనత దక్కించుకున్నారు. కాజల్ మొదట కొడుకు చరణ్ తో నటించి ఆ తర్వాత తండ్రితో నటించింది. చరణ్ తో మగధీర.. నాయక్.. గోవిందుడు అందరివాడేలే సినిమా లను చేసిన కాజల్ ఆ తర్వాత చిరంజీవితో ఖైదీ నెం.150 నటించింది. ప్రస్తుతం ఆచార్య సినిమాలో కూడా ప్రస్తుతం చిరంజీవి తో నటిస్తున్న విషయం తెల్సిందే. ఇక తమన్నా కూడా కూడా చరణ్ తో నటించి చిరంజీవితో నటించిం ది. నాగచైతన్యతో నటించిన తమన్నా నాగార్జున సినిమాలో కూడా నటించింది.

కాని ఆ సినిమాలో నాగ్ కు జోడీగా నటించలేదు. ఇక రకుల్ ప్రీత్ సింగ్ నాగచైతన్యతో నటించి ఆ తర్వాత నాగార్జునతో మన్మధుడు 2 సినిమాలో నటించిన విషయం తెల్సిందే. నాగచైతన్యతో నటించిన లావణ్య త్రిపాఠి ఆ తర్వాత నాగార్జునతో కూడా నటిం చిన విషయం తెల్సిందే. అందుకే ఈ అయిదుగురు హీరోయిన్స్ చాలా స్పెషల్.

# ఎస్ఎస్ఎంబీ28' ప్రాజెక్ట్ పై క్రేజీ బజ్..!



సూపర్ స్టార్ మహేష్ బాబు - దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ కు వుండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వీరి కలయికలో వచ్చిన 'అతడు' 'ఖలేజా' సినిమాలు క్లాసిక్స్ నిలిచిపోయాయి. ఈ క్రమంలో 11 ఏళ్ల తర్వాత క్రేజీ కాంబోలో హ్యాట్రిక్ మూవీకి అధికారిక ప్రకటన వచ్చిన విషయం తెలిసిందే. మహేష్ కెరీర్ లో 28వ చిత్రాన్ని త్రివిక్రమ్ డైరెక్ట్ చేస్తుండటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అయితే 'ఎస్ఎస్ఎంబీ28' ప్రాజెక్ట్ గురించి డైలీ ఏదొక వార్త వస్తూనే ఉంది. లేటెస్టుగా మరో క్రేజీ బజ్ ఈ సినిమాపై వినిపిస్తోంది. అదేంటంటే 'ఎస్ఎస్ఎంబీ28' చిత్రాన్ని పాన్ ఇండియన్ స్థాయిలో ప్లాన్ చేస్తున్నట్టుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు కానీ టాక్ అయితే నడుస్తోంది. నిజానికి టాలీవుడ్ స్టార్ హీరోలందరూ ఇప్పుడు వరుసగా పాన్ ఇండియా మూవీస్ తో బిజీగా ఉన్నారు. అయితే ఒక్క మహేష్ మాత్రం ఇంకా ఆ దిశగా అడుగులు వేయలేదు. రాజమౌళి తో చేయబోయే సినిమాతో ఆ కోరిక కూడా తీరుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే దాని కంటే ముందే త్రివిక్రమ్ సినిమాతో మహేష్ పాన్ ఇండియా మార్కెట్ ని టార్గెట్ చేయనున్నారని టాక్ వస్తోంది. ఇందులో నిజమెంతో క్లారిటీ రావాల్సి ఉంది. ఇకపోతే 'ఎస్ఎస్ఎంబీ28' ఒక పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ అని మేకర్స్ ఇప్పటికే వెల్లడించారు. లేటెస్టుగా మ్యూజిక్ డైరెక్టర్ థమన్ మాట్లాడుతూ.. ఇది త్రివిక్రమ్ తరహాలో డిఫరెంట్ డైమెన్షన్స్ లో ఉంటుందని.. 'అతడు'ని మించి హిట్ అవుతుందని తెలిపారు.

ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై రాధాకృష్ణ (చినబాబు) నిర్మించనున్నారు. కృష్ణ పుట్టినరో జైన మే 31న ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించే అవకాశం ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే 2022 సమ్మర్ స్పెషల్ గా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.



# స్టార్ డైరెక్టర్ పై పాయల్ ఆరోపణలు పబ్లిసిటీ స్టంట్!

స్టార్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ తనని వేధించారంటూ అందాల కథానాయిక పాయల్ ఘోష్ సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అనురాగ్ కాంపౌండ్ కథానాయికలు తాప్సీ-రిచా చద్దా వంటి వారిపై పరోక్ష వ్యాఖ్యలు చేయడం వేడెక్కించింది. 2020 ఆద్యంతం పాయల్ మీడియా హెడ్ లైన్స్ లో నిలిచారు. నటి రిచా చద్దా తనపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ కోర్టులో పోరాడి పాయల్ పై పంతం నెగ్గిన సంగతి తెలిసిందే. ఇటీవలి కాలంలో పాయల్ పబ్లిసిటీ స్టంట్ మరీ టూమచ్ అంటూ కథనాలొస్తున్నాయి. ఇంతకుముందు అనురాగ్ పై సంచలన ఆరోపణల అనంతరం పబ్లిక్ లో తన ఇమేజ్ ని పెంచుకునేందుకు పాయల్ ప్రయత్నం చేసింది. ఇటీవల సోషల్ మీడియాల్లో నిరంతరం అభిమానులకు టచ్ లో ఉంది. వరుసగా వేడెక్కించే ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా రెడ్ లింగరీ ధరించిన బోల్డ్ ఫోటోని పాయల్ ఇన్ స్టాలో షేర్ చేసి ఇది నేనేనా.. ఎస్ నేనే! అంటూ కొంటె వ్యాఖ్యను జోడించింది. ఇంతకుముందు చాక్లెట్ వైన్ సిప్ చేస్తున్నా అంటూ వేరొక హాట్ ఫోటోని షేర్ చేయగా అది కూడా వైరల్ అయ్యింది. ఇక పాయల్ వ్యవహారం నచ్చని ఓ నెటిజన్ .. అనురాగ్ కశ్యప్ తో అదంతా పబ్లిసిటీ స్టంట్! అంటూ వ్యాఖ్యానించాడు. పాయల్ ఘోష్ ఇటీవల రెడ్ మూవీ కోసం బీచ్ సాంగ్ చిత్రీకరణలో పాల్గొంది. కృష్ణా అభిషేక్ తో కలిసి పాట చిత్రీకరణలో పాల్గొంది. కఠినమైన ఎండలో శ్రమించి సమయానికి షూట్ పూర్తి చేసామని పాయల్ తెలిపారు. ఇది ప్రతి ఒక్కరూ ఇష్టపడే పాట .. అశోక్ త్యాగి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారని తెలిపారు.

Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
Regd. No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 20 YEARS CELEBRATIONS
స్నేహ పెన్షన్ స్కీమ్ లో
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును.
మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి
మీ డిపాజిట్ 7 సం॥కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళి కోసం కానుకగా

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989